

బతుకమ్మ చీరలను పంపిణీ చేస్తున్న మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ (వార్త 13లో)


# మనం
## ఖమ్మం
### భద్రాద్రి కొత్తగూడెం-మహబూబాబాద్

గురువారం । 05 । అక్టోబర్ । 2023 । పేజీలు : 14


# కాంగ్రెస్‌లో నో క్లారిటీ...



- వామపక్షాలతో ఖరారు కాని పొత్తు
- వైరా, కొత్తగూడెంలో కాంగ్రెస్ ఆశావహుల్లో ఆందోళన
- అన్ని నియోజకవర్గాల్లోనూ 'ఇంటింటికి కాంగ్రెస్' కార్యక్రమం సానుకూల అంశం
- 6 గ్యారంటీ కార్డులతో ఎవరికి వారే ప్రచారం

-ఇంకా ఖరారు కాని అభ్యర్థిత్వం
-4 నియోజకవర్గాలు మినహా
-మిగతా వాటిలో గందరగోళం
-ఎవరికి వారే పైరవీలు

వివరాలు 2లో..

## ఓటర్ల తుది జాబితా విడుదల

**ఖమ్మం జిల్లాలో**
1439 పోలింగ్ కేంద్రాలు
– 1196293 మంది ఓటర్లు
– 580411 మంది పురుషులు,
615807 మంది మహిళలు
75 మంది ట్రాన్స్ జండర్లు

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో..**
1095 పోలింగ్ కేంద్రాలు
– 945094 మంది ఓటర్లు
– 461315 మంది పురుషులు,
483741 మంది మహిళలు
38 మంది ట్రాన్స్ జండర్లు

**ఖమ్మం జిల్లా**

| నియోజకవర్గం | పోలింగ్ స్టేషన్లు | పురుషులు | మహిళలు | ఇతరులు | మొత్తం |
|---|---|---|---|---|---|
| ఖమ్మం | 341 | 151673 | 164006 | 47 | 315726 |
| పాలేరు | 289 | 112607 | 119994 | 5 | 232606 |
| మధిర | 268 | 105978 | 112599 | 8 | 218585 |
| వైరా | 252 | 93185 | 97563 | 7 | 190755 |
| సత్తుపల్లి | 289 | 116968 | 121645 | 8 | 238621 |
| మొత్తం | 1439 | 580411 | 615807 | 75 | 1196293 |

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా**

| నియోజకవర్గం | పోలింగ్ స్టేషన్లు | పురుషులు | మహిళలు | ఇతరులు | మొత్తం |
|---|---|---|---|---|---|
| పినపాక | 241 | 95,704 | 98,235 | 4 | 1,93,943 |
| ఇల్లందు | 241 | 1,05,485 | 1,09,040 | 2 | 2,14,527 |
| కొత్తగూడెం | 253 | 1,14,995 | 1,21,886 | 22 | 2,36,903 |
| అశ్వారావుపేట | 184 | 75,080 | 78,671 | 6 | 1,53,757 |
| భద్రాచలం | 176 | 70,051 | 75,909 | 4 | 1,45,964 |
| మొత్తం | 1095 | 4,61,315 | 4,83,741 | 38 | 9,45,094 |

## భార్యాభర్తల ఆత్మహత్యాయత్నం

2 లో

## ప్రజలను బిచ్చగాళ్లను చేయలేను:తుమ్మల

పదిమందికి దానం చేసేస్థాయికి
ఎదగాలనేదే నాలక్ష్యం
కాంట్రాక్టర్లను పీడించే సంస్కృతి నాది కాదు
అధికారాన్ని స్వార్థం కోసం వాడుకుంటున్నారు
మండిపడ్డ మాజీ మంత్రి తుమ్మల

14లో..

## దమ్ముంటే నా మీద పోటీ చేయ్

-నీకు నా ఓపెన్ ఛాలెంజ్..చూసుకుందాం
-ప్రజల్ని బిక్షగాళ్లు అంటావా.. నోరు జాగ్రత్త..
- ఎమ్మెల్యే కందాళ సవాల్
-తుమ్మల వ్యాఖ్యలకు కౌంటర్

14లో..

# పార్టీకి జీవం పోసిన వారికి గుర్తింపు లేదు...







## ఆవేదన చెందుతున్న సీనియర్లు....

**భద్రాచలం, అక్టోబర్ 4( మనం న్యూస్):** ఎన్నికలు సీజన్ మొదలైంది. ఎమ్మెల్యే అభ్యర్థులుగా ఉన్నవారు తమ ప్రచారాన్ని ముమ్మరం చేశారు. ఇటీవల భద్రాచలంలో రాజకీయం హీటెక్కింది. అధికార పక్షం, ప్రతిపక్షం నువ్వేం చేసావ్ అంటే నీ ప్రభుత్వం ఎన్ని నిధులిచ్చావు అనే రీతిలో ఒకరిపై ఒక్కరు విమర్శలు చేసుకుంటున్నారు. అంతేగాని తమ పార్టీలోని సీనియర్ నాయకులను కనీసం పరామర్శించిన దాఖలు లేవు. మీటింగ్ జరిగే సమయంలో కనీసం సమాచారం ఇవ్వటం లేదు. పార్టీలో సీనియర్లు ఉన్నారనే విషయం ఆయా నాయకులు మర్చిపోయారు .పార్టీ అభివృద్ధిలో, తమ పార్టీ అధికారంలోకి రావడానికి ఆయా సీనియర్ నాయకులు తమ పరిధిలో ఉన్న ప్రజలను చైతన్యవంతం చేస్తూ తమ, తమ పార్టీలకు ఓట్లు వేసే విధంగా ప్రజలను చైతన్యవంతం చేస్తున్నారు. అలాంటి వారిని ప్రధాన పార్టీలు గుర్తించకపోవడం విస్మయాన్ని కలిగిస్తోంది. ఎమ్మెల్యే అభ్యర్థులు తమ పార్టీ గెలుపు కోసం ప్రతి ఒక్కరిని కలుపుకొని పోతుంటారు. అందులో తమ సీనియర్ పార్టీ నాయకులు ఉన్నారు. వారి ప్రభావం ఎన్నికల్లో ఉంటుందని గ్రహించిన కూడా వారికి ఎలాంటి పార్టీ సమాచారం అందించడం లేదు. ఇటీవల కాలంలో సోషల్ మీడియా ప్రభావం 13లో..

# కాంగ్రెస్‌లో నో క్లారిటీ...!

**–ఇంకా ఖరారు కాని అభ్యర్థిత్వం**
**–4 నియోజకవర్గాలు మినహా మిగతా వాటిలో గందరగోళం**
**–ఎవరికి వారే ఫైరవీలు**
**–వామపక్షాలతో ఖరారు కాని పొత్తు**
**–వైరా, కొత్తగూడెంలో కాంగ్రెస్ ఆశావహుల్లో ఆందోళన**
**–అన్ని నియోజకవర్గాల్లోనూ 'ఇంటింటికి కాంగ్రెస్' సానుకూల అంశం**
**–6 గ్యారంటీ కార్డులతో ఎవరికి వారే ప్రచారం**



**ఖమ్మం, అక్టోబర్ 4(మనం బ్యూరో) :** ఇంకా టికెట్ల కేటాయింపు లేకపోవడంతో కాంగ్రెస్‌లో క్లారిటీ మిస్సయింది. ఎవరికి వారే ఫైరవీలు చేసుకుంటున్నా ఆందోళన మాత్రం వారిని పీడిస్తూనే ఉంది. ఖమ్మం, పాలేరు, మధిర, భద్రాచలం మినహా మిగతా నియోజకవర్గాల్లో కాంగ్రెస్ ఆశావాహుల్లో గందరగోళం నెలకొంది. వామపక్షాలతో పొత్తు ఖరారు కాకపోవడంతో కొత్తగూడెం, వైరా ఆశావహుల్లో ఆందోళన కలుగుతోంది. పొత్తులో భాగంగా ఈ సీట్లు తమకు దక్కవేమోననే భయం వారిని వెంటాడుతోంది. ఇదిలా ఉండగా ఇటీవల తుక్కుగూడ సభలో సోనియాగాంధీ ప్రకటించిన ఆరు గ్యారంటీ కార్డులతో కాంగ్రెస్ నేతలు చేస్తున్న ఇంటింటి ప్రచారం మాత్రం ఆ పార్టీకి సానుకూలమైన అంశం. ఇంటింటికి కాంగ్రెస్ పేరుతో స్కీమ్‌లను ప్రజల్లోకి తీసుకెళ్తున్నారు.

బిఆర్ఎస్ అభ్యర్థులు ఖరారై వారు ప్రచారంలో మునిగిపోతుండగా ఇంకా కాంగ్రెస్‌లో మాత్రం సందిగ్ధత తొలగిపోలేదు. ఎవరికి టికెట్ వస్తుందో, ఎవరికి రాదోననే భయాందోళన మాత్రం వీడలేదు. ఎవరికి వారే ఫైరవీలు చేసుకుంటున్నా ఎక్కడో క్లారిటీ మిస్సందనే బాధ వారిని వెంటాడుతోంది. ఖమ్మంలో మాజీ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, పాలేరులో మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాసరెడ్డి పేర్లు దాదాపు ఖరారైనట్టే. మధిరలో మల్లు భట్టి విక్రమార్క, భద్రాచలంలో పొదెం వీరయ్య సిట్టింగ్ ఎంఎల్‌ఏలు కావడంతో వారికి ఇబ్బంది లేదు. మిగతా వైరా, సత్తుపల్లి, అశ్వారావుపేట, ఇల్లందు, కొత్తగూడెం, పినపాక నియోజకవర్గాల్లో మాత్రం ఇంకా సస్పెన్స్ వీడలేదు. అన్ని నియోజకవర్గాల్లో ముగ్గురి కంటే ఎక్కువగానే టికెట్ ఆశిస్తున్నారు. ఎవరికి వారే తమకే వస్తుందనే ధీమా వ్యక్తం చేస్తున్నా లోలోపల మాత్రం భయంగానే ఉన్నట్లు తెలుస్తోంది. జిల్లాలో 6 సీట్లను పొంగులేటి ఆశిస్తున్నట్లు వార్తలొచ్చాయి. ఆయన అడుగుతున్న ఆరు నియోజకవర్గాల్లో మిగతా వారి పరిస్థితి ఏంటనేది అర్థంకాని ప్రశ్న. మరో పక్క సిఎల్‌పి నేత మల్లు భట్టి విక్రమార్క తన అనుచరులకు వైరా, పినపాక టికెట్లు ఇప్పించుకునేందుకు ప్రయత్నిస్తున్నట్లు తెలుస్తోంది. మాజీ ఎంపీ రేణుకాచౌదరి కూడా వైరా, సత్తుపల్లి, కొత్తగూడెం టికెట్లను తన అనుచరులకు ఇప్పించుకునేందుకు విశ్వప్రయత్నాలు చేస్తున్నారు. పాలేరు టికెట్‌ను మాజీ మంత్రి తుమ్మల ఆశిస్తున్నా సామాజిక సమీకరణాలలో భాగంగా ఆయనకు ఖమ్మం టికెట్ కేటాయించే అవకాశాలు ఉన్నాయి. పాలేరులో పొంగులేటితో పాటు ఆయన అనుచరులు విస్తృతంగా తిరుగుతున్నాయి. ఆయనకే టికెట్ ఖరారైందనే వార్తలు కూడా వినిపిస్తున్నాయి. అధికారిక ప్రకటనే తరువాయి. అయినా పాలేరులో రాష్ట్ర మహిళా కాంగ్రెస్ నాయకురాలు రామసహాయం మాధవిరెడ్డి టికెట్ కోసం ప్రయత్నిస్తూనే మరో పక్క నియోజకవర్గంలో పర్యటిస్తున్నారు. ఖమ్మంలో మాత్రం ముస్లిం నాయకులు టికెట్ ఆశిస్తున్నారు. మాజీ మంత్రి తుమ్మల కాంగ్రెస్‌లో చేరడంతో వారి ఆశలపై నీళ్లు చల్లినట్లయింది. అయినా ప్రయత్నం మాత్రం ఆపడం లేదనేది అర్థమవుతోంది. సత్తుపల్లిలో మాత్రం త్రిముఖ పోటీ నెలకొంది. రెండు సార్లు పోటీ చేసి ఓడిపోయిన మాజీ మంత్రి సంభాని చంద్రశేఖర్ తనకే టికెట్ కేటాయించాలని పట్టుబడుతున్నట్లు తెలుస్తోంది. ఇదే నియోజకవర్గంలో కోటూరి మానవతారాయ్, మట్టా దయానంద్, పొంగులేటి ప్రధాన అనుచరుడు కొండూరు సుధాకర్ టికెట్ ఆశిస్తున్నారు. ఇల్లందులో ఆశావహుల జాబితా చాంతాడంతా ఉంది. మాజీ ఎంఎల్ఏ, జెడ్పీ ఛైర్మన్ కోరం కనకయ్యకు టికెట్ ఖరారయ్యే అవకాశాలు కనిపిస్తున్నాయి. కొత్తగూడెంలో ఎడవెల్లి కృష్ణ, మాజీ ఎంఎల్‌సి పోట్ల నాగేశ్వరరావు, కాంగ్రెస్ నాయకులు నాగ సీతారాములు టికెట్ ఆశిస్తున్నారు. గతంలో పొంగులేటి కూడా పోటీ చేస్తారనే ప్రచారం జరిగింది. చివరకు ఆయన పాలేరులో పోటీ చేస్తారనే వార్తలు రావడంతో ఎడవెల్లి కృష్ణకు ఆశలు పెరిగాయి. పినపాకలో మాజీ ఎంఎల్ఏ పాయం వెంకటేశ్వర్లు, చందా సంతోష్ తదితరులు పోటీలో ఉన్నారు. అశ్వారావుపేటలో మాత్రం నలుగురు టికెట్ ఆశిస్తున్నారు. వీరిలో మాజీ ఎంఎల్ఏ తాటి వెంకటేశ్వర్లు, పొంగులేటి అనుచరుడు జారె ఆదినారాయణ మధ్య ప్రధాన పోటీ నెలకొన్నట్లు తెలుస్తోంది. ఇలా అన్ని నియోజకవర్గాల్లో ఎవరిని టికెట్ వరిస్తుందో తెలియాలంటే కొన్ని రోజులు ఆగాల్సిందే.

**ఖరారు కాని వామపక్షాలతో పొత్తు**

వామపక్షాలతో కాంగ్రెస్ పొత్తు ఇంకా ఖరారు కాలేదు. ఒక వేళ పొత్తు ఖరారైతే ఏఏ సీట్లు అడుగుతారనేది సస్పెన్స్‌గానే ఉంది. సిపిఐ కొత్తగూడెం, సిపిఎం భద్రాచలం, మధిర అడుగుతాయనే ప్రచారం ఉంది. భద్రాచలం, మధిరలో సిట్టింగ్ ఎంఎల్‌ఏలు ఉండడంతో ఆ స్థానాలకు సిపిఎంకు ఇవ్వడం కష్టమే. దీంతో వైరా కేటాయించే అవకాశాలు ఉన్నాయని వార్తలొస్తున్నాయి. ఈ నేపథ్యంలో కొత్తగూడెం, వైరా ఆశావహుల్లో టెన్షన్ నెలకొంది.

**ఇంటింటికి ఆరు గ్యారంటీ కార్డులు**

టికెట్లు ఖరారు కాకున్నా కాంగ్రెస్ నాయకులు మాత్రం నిత్యం ప్రజల్లోనే ఉంటున్నారు. కాంగ్రెస్ ప్రకటించిన ఆరు గ్యారంటీ కార్డులను ప్రజల్లోకి తీసుకెళ్తూ ఇంటింటికి కాంగ్రెస్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. ఆరు గ్యారంటీ స్కీమ్‌ల గురించి ప్రజలకు వివరిస్తూ ప్రచారం నిర్వహిస్తున్నారు. టికెట్ ఎవరికి వచ్చినా పార్టీ గెలుపుకోసం పని చేస్తామని చెబుతున్న విషయం ఆ పార్టీకి సానుకూలమైన అంశంగా చెప్పవచ్చు. ఈ ఐక్యత టికెట్లు కేటాయించిన తర్వాత ఉంటుందా లేదా అనేది వేచి చూడాల్సిందే. మొత్తంమీద కాంగ్రెస్‌లో ఇంకా క్లారిటీ రావాలంటే మరికొన్ని రోజులు ఆగాల్సిందే.

# ఓటరు తుది జాబితాను విడుదల చేసిన కలెక్టర్

**– జిల్లాలో 1095 పోలింగ్ కేంద్రాలు**
**– 945094 మంది ఓటర్లు**
**– 461315 మంది పురుషులు, 483741 మంది మహిళలు**
**38 మంది ట్రాన్స్ జండర్లు**



**భద్రాద్రి కొత్తగూడెం, అక్టోబర్ 4 (మనంప్రతినిధి):** బుధవారం ఓటరు తుది జాబితాను జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అల విడుదల చేశారు. రాష్ట్రంలో అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో ఎన్నికల సంఘం ప్రకటించిన ప్రత్యేక ఓటరు జాబితా సవరణ–2 ప్రణాళిక పూర్తి అయ్యిందని చెప్పారు. పోలింగ్ కేంద్రాల గుర్తింపు, నూతన పోలింగ్ కేంద్రాల ఏర్పాటుతో పాటు ఓటరు జాబితా సవరణ, ముసాయిదా ఓటరు జాబితా విడుదల, జాబితాలపై అభ్యంతరాల స్వీకరణ, ప్రత్యేకంగా ఓటు నమోదుకు శిభిరాల నిర్వహణ, ఓటు నమోదు, తొలగింపులు, మార్పులకు దరఖాస్తులు స్వీకరణ వంటి కార్యక్రమాలు నిర్వహించామని చెప్పారు. జిల్లా వ్యాప్తంగా జిల్లాలోని ఐదు నియోజకవర్గాలలో గత నెల 19వ తేదీ వరకు మొత్తం 68,703 దరఖాస్తులు రాగా క్షేత్రస్థాయిలో విచారణ నిర్వహించి అంతర్జాలంలో నిక్షిప్తం చేసినట్లు చెప్పారు. దాని ఆధారంగా తుది ఓటరు జాభితాను రూపొందించామని చెప్పారు. జిల్లాలోని ఐదు నియోజకర్గాలలోని 1095 పోలింగ్ కేంద్రాల్లో 9,45,094 మంది ఓటర్లున్నట్లు చెప్పారు. వీరిలో 4,61,315 మంది పురుషులు, 4,83,741 మంది మహిళలు, 38 మంది ట్రాన్స్ జండర్లు ఉన్నట్లు చెప్పారు. ఓటరు జాభితాలో 14,130 మంది దివ్యాన్గులు, 22,096 మంది 18–19 వయస్సు గ్రూపు వారు, 13,082 మంది 80 సంవత్సరాలు పైబడిన వయోవృద్ధులను గుర్తించినట్లు చెప్పారు. ఎన్ ఆర్ ఐలు 43 మంది, 731 సర్వీస్ ఓటర్లున్న ఉన్నట్లు చెప్పారు. ప్రత్యేక ఓటరు నమోదు కార్యక్రమంలో భాగస్వాములైన ప్రతి ఒక్కరిని కలెక్టర్ ప్రత్యేకంగా అభినందించారు.

**నియోజకవర్గాల వారీగా.....**

పినపాక (ఎస్ టి) నియోజకవర్గంలో 144 ప్రాంతాలలో 241 పోలింగ్ స్టేషన్ల పరిధిలో 95,704 పురుష ఓటర్లు, 98,235 మహిళా ఓటర్లు 4 ఇతరులు మొత్తం 1,94,943 ఓటర్లు ఉన్నారు. ఇల్లందు ( ఎస్ టి) నియోజకవర్గంలో 172 ప్రాంతాలలో 241 పోలింగ్ స్టేషన్ల పరిధిలో 1,05,485 మంది పురుష ఓటర్లు, 1,09,040 మహిళా ఓటర్లు 2 ఇతరులు మొత్తం 2,14,527 మంది ఓటర్లు ఉన్నారు. కొత్తగూడెం (జనరల్) నియోజకవర్గంలో 137 ప్రాంతాలలో 253 పోలింగ్ స్టేషన్ల పరిధిలో 1,14,995 పురుష ఓటర్లు, 1,21,886 మహిళా ఓటర్లు, 22 ఇతరులు మొత్తం 2,36,903 మంది ఓటర్లు ఉన్నారు. అశ్వారావుపేట (ఎస్ టి) నియోజకవర్గంలో 124 ప్రాంతాలలో 184 పోలింగ్ స్టేషన్ల పరిధిలో 75,080 మంది పురుష ఓటర్లు, 78,671 మహిళా ఓటర్లు, 6 ఇతరులు మొత్తం 1,53,757 మంది ఓటర్లు ఉన్నారు. భద్రాచలం (ఎస్ టి) నియోజకవర్గంలో 121 ప్రాంతాలలో 176 పోలింగ్ స్టేషన్ల పరిధిలో 70,051 మంది పురుష ఓటర్లు, 75,909 మహిళా ఓటర్లు, 4 ఇతరులు మొత్తం 1,45,964 ఓటర్లు ఉన్నారు. జిల్లాలోని 5 నియోజకవర్గాలకు సంబంధించి తుది ఓటర్ల జాబితాను కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అల ప్రకటించారు.

# భార్యాభర్తల ఆత్మహత్యాయత్నం

**– భార్య ఉరివేసుకుని మృతి**
**– భర్త పురుగుల మందు తాగి ఆత్మహత్యాయత్నం..**





**పినపాక, అక్టోబర్ 04(మనం న్యూస్ ):** క్షణికావేశంలో భార్యాభర్తలు తీసుకున్న ఓ నిర్ణయం ఓ నిండు ప్రాణాలను బలితీసుకుంది. ఒకరు ప్రాణాలతో కొట్టుమిట్టాడుతున్నాడు. వివరాల్లోకెళ్తే.. పినపాక మండలం ఉప్పాక గ్రామానికి చెందిన కాలేవారు సాయి కుమార్ (ఆఇ –వంజరి ), ఉప్పాక పంచాయతీకి చెందిన గిరిజన యువతి కారం స్వప్న ఇద్దరూ కులాంతర ప్రేమ వివాహం చేసుకున్నారు. స్వప్న స్థానిక భద్రాద్రి థర్మల్ పవర్ స్టేషన్ లో జూనియర్ ప్లాంట్ అసిస్టెంట్ గా విధులు నిర్వహిస్తోంది. సాయికుమార్ 108 వాహన డ్రైవర్గా పని చేస్తున్నాడు. బుధవారం మధ్యాహ్నం ఒంటిగంట ప్రాంతంలో స్వప్న ఇంటిలోనే ఉరివేసుకోగా, కడుపులోని 8 నెలల బిడ్డతో సహా మరణించింది. భర్త సాయి కుమార్ మణుగూరుజు శివారులోని పాత ఇసుక బంకర్ వద్ద పురుగుల మందు తాగాడు. పరిస్థితి విషమంగా ఉంది . స్వప్న మృతికి గల కారణాలు తెలియాల్సి ఉంది.

# అటవి శాఖ వన్యప్రాణుల సంరక్షణ వారోత్సవాల ర్యాలీ



**మణుగూరు, అక్టోబర్ 4 (మనం న్యూస్) :** మణుగూరు నందు అటవీశాఖ అక్టోబర్ 2 నుండి 7 తారీకు వరకు నిర్వహిస్తున్న వన్యప్రాణుల సంరక్షణ వారోత్సవాల్లో భాగంగా 4 తేదీన మణుగూరు ఫారెస్ట్ డివిజన్ ఆఫీస్ నుండి భారీ బైక్ ర్యాలీ చేపట్టి అంబేద్కర్ సెంటర్ నందు మానవహారం నిర్వహించారు. తదుపరి ర్యాలీ గా గుత్తి కోయ గ్రామాలకు వెళ్లి అడవుల సంరక్షణ, వన్య ప్రాణులను వేటాడడం, వన్యప్రాణాలు ఎలాంటి హాని తల పెట్టవద్దని, ఇంకా ఉచ్చులు వేయడం కరెంటు పెట్టడం వంటివి, చెట్లను నరకడం లాంటివి చేస్తే చట్టరీత్యా నేరమని తెలియజేశారు. అడవులను వన్యప్రాణాలను రక్షించుకోవడం మనందరి బాధ్యతని అన్నారు. ఈ కార్యక్రమంలో అటవీశాఖ అధికారులు వారి సిబ్బంది పాల్గొన్నారు.

# బీటీ రోడ్డు పనులకు ఎమ్మెల్యే కందాల శంకుస్థాపన

**నేలకొండపల్లి, అక్టోబర్ 4(మనం న్యూస్) :** మండలంలోని రాయిగూడెం గ్రామంలో రాయిగూడెం నుండి మంగాపురం తండా వరకు 2 కోట్ల 22 లక్షల రూపాయలతో నూతనంగా నిర్మించే బీటీ రోడ్డు పనులకు పాలేరు ఎమ్మెల్యే కందాల ఉపేందర్రెడ్డి బుధవారం శంకుస్థాపన చేశారు. అనంతరం మండలంలోని రాజారాంపేట గ్రామంలో 85 లక్షల రూపాయలతో నూతనంగా నిర్మించనున్న రాజారాంపేట – బుద్ధారం బీటీ రోడ్డు పనులకు ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రజా సంక్షేమం, అభివృద్దే ధ్యేయంగా కోట్ల రూపాయలు ఖర్చు చేస్తూ తెలంగాణ రాష్ట్రాన్ని దేశంలో అగ్రభాగాన నిలిపారన్నారు. కులాలు, మతాలు, రాజకీయాలకతీతంగా అన్ని వర్గాల ప్రజల అభివృద్ధి కొరకు అహర్నిశలు కృషి చేస్తున్నారన్నారు. ప్రభుత్వం చేపడుతున్న ప్రజా సంక్షేమ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. రాష్ట్రాన్ని మరింత అభివృద్ధి పథంలో నడిపించేందుకు రానున్న కాలంలో టిఆర్ఎస్ పార్టీని ప్రజలు మరోసారి ఆశీర్వదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జడ్పీ వైస్ చైర్మన్ మరికంటి ధనలక్ష్మి, ఎంపీపీ వజ్జా రమ్య, బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు ఉన్నం బ్రహ్మయ్య, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ నంబూరి శాంతకుమారి, సిడిసి చైర్మన్ నెల్లూరి లీల ప్రసాద్, రైతుబంధు సమన్వయ సమితి



మండల కన్వీనర్ శాఖమూరి సతీష్, సర్పంచుల సంఘం మండల అధ్యక్షుడు గండు సతీష్, పార్టీ మండల కార్యదర్శి వెన్నబోయిన శ్రీను, నంబూరి సత్యనారాయణ, వజ్జా శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# దళిత బంధు ఉచిత విద్యుత్ కై కదం తొక్కిన దళితులు

... భారీ ప్రదర్శన ర్యాలీ
.. విద్యుత్ ఏఈ ఎంపీడీవోకు వినతి
... సమస్యలు సాధించేవరకు రాష్ట్ర వ్యాప్త పోరుకు పిలుపు
... కెవిపిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి నందిపాటి మనోహర్




**నేలకొండపల్లి, అక్టోబర్ 4(మనం న్యూస్) :** దళిత బంధు, గృహవినియోగ ఉచిత విద్యుత్ సాధనకై కుల వివక్షత వ్యతిరేక పోరాట సంఘం (కెవిపిఎస్) ఆధ్వర్యంలో బుధవారం దళితులు కదం తొక్కారు. స్థానిక శ్రీ సీతారామ ఫంక్షన్ హాల్ నుండి భారీ ప్రదర్శనగా బయలుదేరి మండల విద్యుత్ శాఖ కార్యాలయానికి చేరుకున్నారు. 101యూనిట్ల లోపు విద్యుత్ దళిత వినియోగదారులందరికీ ఉచిత విద్యుత్తు అందించాలంటూ ఆందోళన చేశారు. ఉచిత విద్యుత్తు 300 యూనిట్లకు పెంచాలని, అధిక బిల్లులను నివారించాలని నినదించారు. అనంతరం విద్యుత్ సబ్ ఇంజనీర్ ఉషకు సమస్యలతో కూడిన వినతిపత్రం అందజేశారు. అక్కడ నుండి ప్రదర్శనగా బయలుదేరి ఎంపీడీవో కార్యాలయానికి చేరుకొని ఆందోళన నిర్వహించారు. గ్రామీణ ప్రాంతాలలో అర్హులైన దళితులందరికీ దళితబందు యూనిట్లు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని ఎంపీడీవో కే జమలారెడ్డికి అందజేశారు. తొలుత శ్రీ సీతారామ ఫంక్షన్ హాల్ లో కెవిపిఎస్ మండల కమిటీ ఆధ్వర్యంలో మండల స్థాయి సదస్సును మండల నాయకులు బండి రామ్మూర్తి అధ్యక్షతన నిర్వహించారు. ఈ సదస్సుకు ముఖ్యఅతిథిగా కెవిపిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి నందిపాటి మనోహర్ హాజరై ప్రసంగించారు. సదస్సు సందర్భంగా ఏర్పాటు చేసిన సంఘం జెండాను ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దళితులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఘోరంగా విఫలమయ్యారని మండిపడ్డారు. నేటి ఆధునిక ప్రజాస్వామిక సమాజంలో కూడా అనేక గ్రామాలలో పెత్తందారుల క్రింద అణిచివేతకు, దాడులకు గురవుతూ సమాజానికి దూరంగా వెలి వేయబడి, సంపద, విద్య, వైద్యం, జీవనోపాధికి దూరమై, కులవివక్షత, అంటరానితనానికి గురవుతూనే ఉన్నారని ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామీణ ప్రాంతాల్లో జరిగే వినాయకచవితి, దసరా, బతుకమ్మ వంటి అనేక ఉత్సవాలు, ఊరేగింపులలో దళితుల పట్ల వివక్షత చూపిస్తూనే ఉన్నారన్నారు. సమానత్వం, సమ సమాజ నిర్మాణమే లక్ష్యంగా 1998 అక్టోబర్ 2న ఏర్పడిన కుల వివక్షత వ్యతిరేక పోరాట సంఘం (కెవిపిఎస్) దళితులకు అండగా నిలబడి, వారి హక్కుల సాధనకు అనేక ఉద్యమాలు నిర్వహించి విజయాలు సాధించిందన్నారు. జస్టిస్ పున్నయ్య కమిషన్, ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ నియామకం, ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాన్ చట్ట సాధన, జీవో నెంబర్ 1935 ప్రకారం స్మశాన వాటిక స్థలాలు సాధించడం, 342 జీవో ద్వారా ఉచిత కరెంటు, కులంతర వివాహం చేసుకున్న వారికి రెండున్నర లక్షల ప్రోత్సాహకాలు అందించడం వంటి అనేక ఫలితాలు సాధించిన అవి ఎక్కడ అమలుకు నోచుకోవడం లేదన్నారు. దళితుల సంక్షేమం, అభివృద్ధి లక్ష్యంగా సాధించుకున్న సబ్ ప్లాన్ చట్టాన్ని, బడ్జెట్లో కేటాయించిన నిధులను ప్రభుత్వం పక్కదారి పట్టిస్తూ చట్టాన్ని నిర్వీర్యం చేస్తుందని విమర్శించారు. దళితవాడలలో కనీస మౌలిక సౌకర్యాలు లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. ఎస్సీ కార్పొరేషన్ రుణాల మంజూరులో లబ్ధిదారులను ఎంపిక చేసి రెండేళ్లు గడుస్తున్న నేటికీ నిధులు మంజూరు చేయకపోవడం ప్రభుత్వ అసమర్ధ విధానాలకు అద్దం పడుతుందన్నారు. అనేక కాలనీలలో స్మశాన వాటికలు లేక దళితుల అంత్యక్రియలు చేసేందుకు తీవ్ర అవస్థలు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కొన్ని చోట్ల స్థలాలు కేటాయించిన అవి ఆక్రమణకు గురి కావడంతో పట్టించుకునే నాధుడే లేడన్నారు. గత 47 ఏళ్ల క్రితం నిర్మించుకున్న పెంకుటిల్లు శిధిలావస్థకు చేరుకోవడంతో అవి ఎప్పుడు కూలిపోతాయేమోననే భయంతో దిక్కు తోచక బాధితులు బిక్కుబిక్కుమంటున్నారన్నారు. పేదలకు సొంతింటి కల నెరవేర్చాలనే లక్ష్యంతో ఆర్భాటంగా చేపట్టిన గృహలక్ష్మి పథకం అమలుపై ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేకుండా పోయిందన్నారు. లబ్ధిదారుల నుండి దరఖాస్తులు స్వీకరించి, ఇంటింటికి వెళ్లి సర్వేలు చేసి నెలలు గడుస్తున్న లబ్ధిదారులను ఎంపిక చేయకపోవడం వెనక ప్రభుత్వ కుట్ర దాగి ఉందన్నారు. రానున్న ఎన్నికల్లో దళితుల ఓట్లు దండుకునేందుకు మరోసారి మోసం చేసేందుకు ప్రయత్నిస్తుందన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం దళితుల సంక్షేమం అభివృద్ధి కోసం తక్షణమే గృహలక్ష్మి పథకం క్రింద లబ్ధిదారులను ఎంపిక చేసి ఐదు లక్షల రూపాయల నిధులు మంజూరు చేయాలని, అర్హులైన ప్రతి ఒక్కరికి దళితబంధు, ఉచిత విద్యుత్ ఇవ్వాలని, ఇండ్లు, ఇండ్ల స్థలాలు, రేషన్ కార్డులు, పెన్షన్లు మంజూరు చేయాలని లేనియెడలో రానున్న కాలంలో దళితులు ఎదుర్కొంటున్న సమస్యలపై రాష్ట్ర వ్యాప్త ఉద్యమానికి శ్రీకారం చుడతామని హెచ్చరించారు. ఈ సదస్సులో తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర నాయకులు గుడవర్తి నాగేశ్వరరావు, వ్యవసాయ కార్మిక సంఘం మండల అధ్యక్షుడు కేవీ రామిరెడ్డి, కెవిపిఎస్ రాష్ట్ర కమిటీ సభ్యులు పాపెట్ల సత్యనారాయణ, బొట్ల సాగర్, జిల్లా నాయకులు పగిడికత్తుల నాగేశ్వరరావు, మండల కార్యదర్శి పొట్టపింజర స్టాలిన్, అధ్యక్షుడు కూరపాటి ప్రసాద్, ఉపాధ్యక్షుడు పెద్దపాక భాస్కరరావు, పెదపాక వెంకటేశ్వర్లు, తోళ్ల రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.



## గట్టుసింగారంలోని కస్తూరిబా విద్యాలయానికి ఎల్ఈడీ లైట్లు వితరణ



**కూసుమంచి ,అక్టోబర్ 4(మనం న్యూస్) :** కూసుమంచి మండల పరిధిలోని గట్టుసింగారం గ్రామంలోని కస్తూరిబా బాలికల విద్యాలయానికి అదే గ్రామానికి చెందిన బిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు నెల్లూరు వీరభద్రం రూ. 6 వేల రూపాయల విలువైన ఎల్ఈడీ బల్బులను పాఠశాల యాజమాన్యానికి మంగళవారం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో పాఠశాలకు 10 వేల లీటర్ల వాటర్ ట్యాంకును వితరణ చేయడం జరిగిందని, ముమ్ముందు రోజుల్లో పాఠశాలలో పిల్లలు ఇబ్బందులు పడకుండా అవసరమైన సౌకర్యాలు అందిస్తానని యాజమాన్యానికి హామీ ఇచ్చారు. పాఠశాలలో విద్యార్థులు మంచిగా చదువుకొని మంచి స్థాయికి ఎదగాలని, మీ తల్లిదండ్రులకు మంచి పేరు తేవాలని కోరారు. ఈ సందర్భంగా పాఠశాల యాజమాన్యం ఆయనను అభినందించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ అజిత కుమారి, రాధా కుమారి, దేవులపల్లి కృష్ణవేణి, అంతోటి సరిత , ఉష , సాలన్ బాయి, తదితరులు పాల్గొన్నారు.

## 5 నెలల క్రితం పోయిన ఫోన్‌ను బాధితునికి అందజేసిన ఎస్ఐ



**కూసుమంచి, అక్టోబర్ 4(మనం న్యూస్):** కూసుమంచి మండలం ,వాల్య తండా గ్రామం ,జుజ్జులరావుపేట గ్రామపంచాయతీ కి చెందిన భానోత్ వెంకటేష్ అను వ్యక్తి ఫోన్ ఐదు నెలల క్రితం పాలేరు సంతకు వెళ్లగా మొబైల్ పొగొట్టుకున్నాడు. దీనిపై పోలీసులకు ఫిర్యాదు చేయగా ,పోలీసులు మిస్సింగ్ మొబైల్ డీటెయిల్స్ సి ఈ ఐ ఆర్ పోలీస్ పోర్టల్‌లో నమోదు చేసి ఫోను గుర్తించారు. 30 వేల రూపాయల విలువ చేసే ఫోన్ తిరిగి ఐదు నెలల తర్వాత పోలీసు వారు అతనికి అప్పగించారు. ఈ మేరకు ఎస్ఐ రమేష్ కుమార్ కి బాధితుడు ధన్యవాదాలు తెలిపాడు.

## ఇంటింటికీ కాంగ్రెస్ గ్యారెంటీ కార్డులు

**కాంగ్రెస్ రాష్ట్ర నాయకురాలు రామసహాయం మాధవి రెడ్డి**



**కూసుమంచి ,అక్టోబర్ 4 ( మనం న్యూస్ ) :** రాష్ట్ర కాంగ్రెస్ నాయకురాలు రామసహాయం మాధవి రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ గ్యారెంటీ కార్డులను పాలేరు నియోజకవర్గం లోని గడప గడప కు తీసుకువెళ్తున్నారు. బుధవారం కూసుమంచి , తిరుమలయపాలెం, రఘునాధపాలెం , రూరల్ , నేలకొండపల్లి ,మండల గ్రామాలలో గడగడపకూ తీసుకెళ్లి ప్రచారం నిర్వహించారు. కాంగ్రెస్ అధికారం లోకి వచ్చిన వంద రోజుల్లో అమలు చేస్తామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమం లో , ఎస్సీ సెల్ జిల్లా ఉపాధ్యక్షుడు నీరుడు లాజరస్, నిమ్మల రవి, కొండ్రు మహేష్, కొప్పుర రాంబాబు, నీరుడు పురుషోత్తం, కొండ్రు ధర్మయ్య, , మధుసూదన్ రెడ్డి , ఉల్లోజు తిరుమలేష్, బండారుపల్లి శ్రీనివాస్ . దండుగుల నరసయ్య, ఎల్లావుల కృష్ణయ్య , కొండా శ్రీనివాస్ , తదితరులు పాల్గొన్నారు.

# మృతుల కుటుంబాలకు ఆర్థిక సాయం అందించిన కందాళ దీపిక

**కూసుమంచి, అక్టోబర్ 4 (మనం న్యూస్) :** ఇటీవల కాలంలో కూసుమంచి మండలంలో, పలు గ్రామాల్లో మృతి చెందిన వారి కుటుంబాలకు , శాసనసభ్యులు కందాలు ఉపేందర్ రెడ్డి పెద్ద కుమార్తె దీపికా రెడ్డి పరామర్శించి ఆర్థిక సాయం చేశారు. రావిచెట్టుతండా– తేజావత్ సాలి, లింగారంతండా– బానోత్ క్రాంతి, గంగబండ తండా – వడిత్య మల్సూరు, వడిత్య సోమిలి గట్టుసింగారం– రెడ్డెబోయిన లింగయ్య, లోడిగ నాగమణి, ఆడేపు ఎంకయ్య, బొల్ల రమేష్, మల్లేపల్లి– కాసాల కిషన్ రావు, జక్కపల్లి ఎస్సీ కాలనీ– జిల్లా సాయిలు. పెరకసింగారం– నిమ్మని సుశీల, గొరిల్లాపాడు తండా– తేజావత్ సోమల, తేజావత్ జమ్మకు.. జిజ్జులరావు పేట– బొమ్మగాని వసంతరావు .కూసుమంచి మండలంపరామర్శించి ఓదార్చించి మనోధైర్యాన్ని కల్పించిన పాలేరు ఎమ్మెల్యే కందాళ ఉపేందర్ రెడ్డి పెద్ద కుమార్తె దీపిక , ఈ కుటుంబాలుకు పరామర్శించి ఆర్థిక సాయం అందించారు ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు కార్యదర్శులు వేముల వీరయ్య , ఆసిఫ్ పాషా, మాజీ మండల పార్టీ అధ్యక్షులు చాట్ల పరుశురాం సోషల్ మీడియా అధ్యక్షులు వడ్త్యా బాలకృష్ణ, ఎస్టి సెల్ వడ్త్యా కోటి జాదవ్, గంగ బండ తండా సర్పంచ్ బానోత్ కిషన్ నాయక్,వడ్త్యా సైదులు, ఫుల్ సింగ్ నాయక్, శివాజీ లింగారం తండా సర్పంచ్ భానోత్ నాగేశ్వరావు ,గ్రామ శాఖ రామ్మూర్తి నాయక్, శేషగిరి, గట్టుసింగారం నెల్లూరి వీరభద్రం, కో ఆప్షన్ షేక్ అలీ, జాంగిర్, మల్లేపల్లి, తోటకూరి నాగేశ్వరరావు, అజయ్ బాబు, మల్లయ్య, జక్కపల్లి ఎస్సీ కాలనీ, సర్పంచ్ రాయబారపు స్వాతి రమేష్, ఎంపీటీసీ కె వెంకట్ నారాయణ, దారా



వెంకటేశ్వర్లు, పెరికి సింగారంఖీ అలివేలమ్మ, కే ఏడుకొండలు,నసరయ్య, దాసరి శీను, దొంగరి శ్రీనివాసరావు,, గోవర్ధన్, బాబు, గొర్రెల పాడు తండా గ్రామ శాఖ బానోత శీను, గోపి, చోటి, జుజ్జర్లపేట సర్పంచ్ మందండి పద్మ , భారీ నాగేశ్వరావు,పడిశాల గోపి, కణతాలా నాగయ్య, తదితరులు పాల్గొన్నారు.

# ఆలయ అభివృద్ధికి నగదు వితరణ

-- మేదరి ప్రతాప్ కు పలువురు అభినందన

**కారేపల్లి, అక్టోబర్ 3 (మన న్యూస్):** మండల కేంద్రమైన కారేపల్లి లోని శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయ అభివృద్ధి కోసం గ్రామానికి చెందిన మండల కాంగ్రెస్ ఎస్సీ సెల్ అధ్యక్షులు మేదరి వీర ప్రతాప్ 1,50,000 రూపాయలను బుధవారం అందజేశారు. ఈ సందర్భంగా ఆలయంలో చైర్మన్ అడ్డగోడ ఐలయ్య ఆధ్వర్యంలో వీర ప్రతాప్ పేరుతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ముఖ్యఅతిథిగా హాజరైన కారేపల్లి ఎస్సు పుష్పాల రామారావు మాట్లాడుతూ ఎన్ని రకాల సమస్యలు ఉన్న ఆలయ ఆవరణలోకి రాగానే ప్రశాంతమైన పరిస్థితి నెలకొంటుందని అన్నారు. ఆలయ అభివృద్ధి కోసం 1,50,000 వితరణ చేయడం మేదరి ప్రతాప్ కు ఉన్న దాతృత్వ గుణానికి నిదర్శనం అన్నారు. ఎంత డబ్బులు ఉన్నా పెట్టే గుణం ఉండాలని అటువంటి మనసు ప్రతాప్ కి ఉందన్నారు. గతంలో సైతం అనేక సేవా కార్యక్రమాలు చేశారని గుర్తు చేశారు. మేదరి ప్రతాప్ మాట్లాడుతూ ఆలయ చైర్మన్ గా అడ్డగోడ ఐలయ్య ప్రమాణ స్వీకారోత్సవం కార్యక్రమంలో ఆలయ అభివృద్ధిలో అవసరమైతే భాగస్వామి అవుతానని మాట ఇచ్చానని ఆ మాట ప్రకారమే నేడు తన తండ్రి జ్ఞాపకార్థం ఈ కార్యక్రమం చేపట్టినట్లు పేర్కొన్నారు. రాబోయకాలంలో సైతం తనవంతుగా గ్రామానికి సేవ చేస్తానని పేర్కొన్నారు. చైర్మన్ అడ్డగోడు ఐలయ్య మాట్లాడుతూ ప్రమాణ స్వీకారం చేసిన రోజే తన శక్తివంచన లేకుండా ఆలయ అభివృద్ధికి కట్టుబడి ఉంటానని తెలిపానని అందులో భాగంగానే ఎమ్మెల్యే రాములు నాయక్ చొరవతో రోడ్డు సైతం మంజూరు అయిందని తెలిపారు. రాబోయే కాలంలో



ఆలయాన్ని మరింత అభివృద్ధి చేస్తానని అన్నారు. అనంతరం ఆలయ చైర్మన్ అడ్డగోడ ఐలయ్య గ్రామస్తులతో కలిసి మేదరి వీర ప్రతాప్ ను శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు సురేందర్ మనియార్, ఎర్రచక్రపాణి, ఎర్ర నరసింహారావు, నేదునూరి నరేష్, తలారి చంద్ర ప్రకాష్, అజ్మీర్ ఆ వీరన్న, ఆదేర్ల రామారావు, తొగర శ్రీను, తాజుద్దీన్, ఎండి అనిఫ్, ఆలయ సిబ్బంది గణితి నారాయణ, పూజారి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# ఖోఖో అండర్ 17 బాలుర జట్టు ఎంపిక

**కల్లూరు, అక్టోబర్ 04(మనం న్యూస్):** మండల కేంద్రంలోని గ్రీన్ ఫీల్ మినీ స్టేడియం నందు ఉమ్మడి ఖమ్మం జిల్లా అండర్ 17 బాలుర ఖో ఖో జట్టును బుధవారం ఎంపిక చేశారు.ఈ ఎంపికలకు ఉమ్మడి ఖమ్మం జిల్లా నుండి 165 మంది క్రీడాకారులు పాల్గొనగా ,అందులో అత్యంత ప్రతిభ కనపరిచిన 15 మంది క్రీడాకారులను ఈ నెల 13 నుండి 16 వరకు వనపర్తి నందు జరిగే రాష్ట్ర స్థాయి అండర్ 17 ఖో ఖో పోటీలకు ఎంపిక చేయడం జరిగింది .పోటీల ప్రారంభోత్సవానికి ఖమ్మం జిల్లా విద్యాశాఖ అధికారి సోమశేఖర్ శర్మ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు .ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు విద్యతో పాటు క్రీడలు కూడా ఎంతో ఉపయోగమని ,ప్రతి ఒక్కరు కూడా క్రీడల్లో రాణించాలని అన్నారు. క్రీడలు మానసిక ఉల్లాసానికి ఉపయోగపడతాయని, అలాగే క్రీడల్లో రాణించి జిల్లా, రాష్ట్ర, జాతీయ స్థాయిలో ప్రతిభ కనబరిచి బంగారు భవిష్యత్తుకు పునాదులు వేసుకోవాలని అన్నారు. రెండు రోజులు జరిగినటువంటి క్రీడల్లో పాల్గొన్న క్రీడాకారులకు వి జిఎఫ్ ట్రస్ట్ ఉచిత భోజన సదుపాయం కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ దామోదర్ ప్రసాద్ ,ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు పత్తిపాటి నివేదిత, కె నరసింహమూర్తి, పీవీ సత్యనారాయణ రెడ్డి, ఫిజికల్ డైరెక్టర్ సెలెక్షన్ ఎస్సీఎఫ్ ఆర్గనైజింగ్ సెక్రటరీ అండ్ కోఆర్డినేటర్ పసుపులేటి



వీరరాఘవయ్య, సెలక్షన్ కమిటీ మెంబర్ పీ. నరసయ్య, ఎస్. రామారావు ,ఏ .కృష్ణ ,పవన్ కుమార్, రాధాకృష్ణ, రిజిస్ట్రేషన్ కమిటీ పి.కవిత,కె. విజయ కుమారి దిగుమర్తి శిరీష, ఉమ్మడి ఖమ్మం జిల్లా నుంచి వ్యాయామఉపాధ్యాయులు 50 మంది పాల్గొన్నారు.

# మున్సిపాలిటీ పరిధిలో పలు వార్డుల్లో బూత్ కమిటీల ఎంపిక

**మధిర, అక్టోబర్ 04(మనం న్యూస్):** :మధిర మున్సిపాలిటీ పరిధిలోని 13. 14. 15 వార్డులకు సంబంధించిన బూత్ కమిటీలను ఎంపిక చేశారు. ఎంపికైన బూత్ కమిటీలను బిఆర్ఎస్ పార్టీ నాయకులు ప్రకటించారు. ఈ సందర్భంగా కెసిఆర్ ప్రభుత్వం ఇస్తున్నటువంటి సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తూ మధిరలో జరిగినటువంటి అభివృద్ధిని ప్రజలకు వివరిస్తూ బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి లింగాల కమల్ రాజు గెలుపు పే లక్ష్యంగా సైనికుల్లాగా పని చేయాలని ఈ సందర్భంగా బూత్ కమిటీ సభ్యులకు దిశ నిర్దేశం చేశారు నాయకులు. ఈ కార్యక్రమానికి పట్టణ పార్టీ అధ్యక్షులు పల్లపోతు వెంకటేశ్వరావు, కార్యదర్శి అరిగే శ్రీనివాసరావు, ముఖ్యఅతిథిగా మధిర సహకార సంఘం అధ్యక్షులు బిక్కీ కృష్ణ ,ప్రసాద్ భువనగిరి నారాయణరావు, వంకాయలపాటి నాగేశ్వరరావు, కపిల్వాయి



జగన్మోహన్రావు ,బూత్ కమిటీ సభ్యులు, పాల్గొన్నారు.

## మనసున్న మహారాజు కందాళ

..పాలేరు సోషల్ మీడియా అధ్యక్షుడు వడ్త్యా బాలకృష్ణ

**కూసుమంచి, అక్టోబర్ 4 (మనం న్యూస్):** కులం చూడడు ,మతం చూడడు ,పార్టీ చూడడు ,అన్ని పార్టీల కులాల వాళ్లు అందరూ నా వాళ్లే ,నా వర్గమే అని పనిచేస్తున్న మనసున్న మహారాజు మన అన్న కందాళ ఉపేందర్ రెడ్డి అని పాలేరు సోషల్ మీడియా



అధ్యక్షుడు వడిత్య బాలకృష్ణ కొనియాడారు. మంగళవారం కూసుమంచిలో జరిగిన సోషల్ మీడియా మీటింగులో ఆయన మాట్లాడుతూ, కందాళ ఉపేందర్ రెడ్డి నీ విమర్శిస్తే పాలేరు ప్రజలను విమర్శించినట్లే అని అన్నారు. పేద ప్రజల ప్రేమించే హృదయం కందాళది అడగకుండానే సహాయం చేసే స్నేహ బాంధవుడు అని అన్నారు. ఇంతవరకు పాలేరులో అందరూ పాలకులు పరిపాలించారు ఎవరు కూడా పేద ప్రజల కోసం సహాయం చేద్దామని ఆలోచన రాలేదు అని గుర్తు చేశారు, సహాయం చేస్తున్న వ్యక్తిని గురించి మాట్లాడుతున్నారే అసలు మిమ్ములను మనసులు అనాలా లేక ఏమి అనాలా అర్థం కావట్లేదు అని విమర్శించారు. ఎమ్మెల్యే కందాళ గురించి తప్పుడు మాటలు మాట్లాడితే ఊరిలో ప్రజలు తరిమి కొడతారు జాగ్రత్త అని హెచ్చరించారు. ఎవరికి రాని ఆలోచన కందాళ ఉపేందర్ రెడ్డి కి రావడం తప్ప అని ప్రశ్నించారు, పాలేరు ప్రజలు ఆలోచించుకోండి సేవ చేసే కందాళ ను విమర్శిస్తే చూస్తూ ఊరుకోవాలా.. ప్రజలారా ఆలోచించుకోండి అని హితవు పలికారు ,రాబోయే రోజుల్లో ప్రజలందరూ జాగ్రత్తగా ఉండి కందాల ఉపేందర్ రెడ్డిని అత్యంత మెజార్టీతో గెలిపించాలని పిలుపునిచ్చారు.

## పివైఎల్ 8వ ఖమ్మం జిల్లా మహాసభలను జయప్రదం చేయండి

.. పివైఎల్ మండల అధ్యక్షుడు ఉన్నం నరేష్




**తిరుమలాయపాలెం, అక్టోబర్ 4 (మనం న్యూస్):** నేలకొండపల్లిలో ప్రగతిశీల యువజన సంఘం పి వై ఎల్ 8 వ రాష్ట్ర మహాసభలు గురువారం జరుగనున్నాయని పివైఎల్ తిరుమలాయపాలెం మండల అధ్యక్షుడు ఉన్న నరేష్ తెలిపారు. దమ్మాయిగూడెంలో జరిగిన జనరల్ బాడీ లో ఆయన మాట్లాడుతూ మహాసభలను విజయవంతం చేయాలని కోరారు. యువతరం దశ దిశ నిర్ణయం చేయాల్సిన బాధ్యత ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో పి వై ఎల్ మాజీ నాయకులు తిమ్మిడి హనుమంతరావు. సిపిఐ ఎంఎల్ ప్రజాపంద మండల కార్యదర్శి సోమనపల్లి వెంకటేశ్వర్లు. ఎల్ల బోయిన నాగేష్. పాముల వెంకటేశ్వర్లు. చీకటి లక్ష్మయ్య. దిద్ది వంశీ. గోకనపల్లి రాము పాల్గొన్నారు.

## సదా శివుని పాలెం లో బతుకమ్మ చీరల పంపిణీ

**సత్తుపల్లి అక్టోబర్ 04(మనం న్యూస్) :** తెలంగాణ ప్రభుత్వం ఎంతో ప్రతిష్ఠముగా తీసుకున్న బతుకమ్మ చీరల పంపిణి కార్యక్రమం బుధవారం సత్తుపల్లి మండలంపరిదిలోని సదాశివునిపాలెం గ్రామములో సర్పంచ్ తుంబూరు సరస్వతి దామోదర్ రెడ్డి, ఉప సర్పంచ్ కాల్నేని వెంకటేశ్వరరావు చేతులు మీదుగా పంపిణీ చేశారు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పేదింటి ఆడబిడ్డల దసరా కానుకగా బతుకమ్మ చీర పంపిణీ చేపట్టడం జరిగిందనిఅన్నారు, ప్రతి మహిళ ఆనందోత్సవాలతో దసరా జరుపుకోవాలని వారు ఆకాంక్షించారు, ఈ కార్యక్రమంలో గ్రామ దీపికాలు, పద్మ, సరోజినీ లు, రవి, డీలర్ జక్కంపూడి నాగలక్ష్మి, పంచాయతీ సెక్రటరీ ఉపేందర్, వార్డు మెంబర్లు, గ్రామ పెద్దలు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# అక్రమ  ఇసుక రవాణాపై మైనింగ్ అధికారుల ఉక్కు పాదం..

## దాడుల్లో పట్టుబడిన రెండు ఇసుక ట్రాక్టర్లను స్టేషన్‌కు తరలింపు




**మధిర, అక్టోబర్ 4(మనం న్యూస్):**అడ్డు అదుపు లేకుండా రాత్రి పగలు తేడా లేకుండా వైరా నది నుండి ట్రాక్టర్ల ద్వారా ఇసుకను అక్రమగా రవాణా చేస్తున్నారు అక్రమార్కులు. మధిర టౌన్ పోలీస్ స్టేషన్లో ఐపీఎస్ అధికారి ఎస్ హెచ్ ఓ గా ఉన్నంతకాలం ఇసుక అక్రమంగా రవాణా చేసేందుకు ఎవరు సాహసించలేదు.కానీ ప్రస్తుత పరిస్థితులు దీనికి భిన్నంగా ఉన్నాయి అధికారుల నిర్లక్ష్యం, వ్యవస్థలపై భయం అనేది లేని ఇసుక అక్రమార్కులు రేత్రి పగలు తేడా లేకుండా ఇసుకను అక్రమంగా రవాణా చేస్తూ ప్రకృతి వనరులను దోచుకుంటూ డబ్బులు దండుకుంటున్నారు. అభివృద్ధి కార్యక్రమాల పేరుతో కొందరు అధికారికంగా ఒక కోపెను తీసుకొని ఎక్కువ ఇసుక ట్రిప్పులను రవాణా చేస్తున్న గ్రామస్థాయి, రెవెన్యూ పోలీస్ అధికారులు పట్టించుకున్న పాపాన పోలేదని ఆయా ప్రాంతాల ప్రజలు ఆగ్రహాన్ని వ్యక్తం చేస్తున్నారు. సామాన్యులు చిన్న బాత్ రూమ్ కట్టాలి అన్న కూడా ఒక ట్రాక్టర్ ఇసుక  ధర అన్ననంత దూరంలో ఉన్న ఈ రోజుల్లో వైరా ఏటి నుండి రాయపట్నం, రాయపట్నం పొలిమేర, మధిర సాయిబాబా గుడి, మండల పరిధిలోని నక్కల గరుబూ, వంగవీడు లాంటి అనేక ప్రాంతాల్లో ఇసుక నిత్యం అక్రమ రవాణా చేస్తూ సుమారుగా ఒక ట్రక్కుకు 2500 నుండి 3500 రూపాయలు వసూళ్లు చేస్తూ ప్రభుత్వానికి రావాల్సిన ఆదాయానికి గండి కొడుతున్నారు. ఇసుక అక్రమ రమాణాపై సోషల్ మీడియా ద్వారా, సిపిఐ నాయకులు ద్వారా స్థానిక అధికారులకు ఫిర్యాదు చేసిన కూడా పట్టించుకోవడంలేదని కొందరు ఖమ్మం మైనింగ్ శాఖకు ఫిర్యాదు చేయడంతో మంగళవారం రాత్రి మైనింగ్ శాఖ అధికారులు దాడులను నిర్వహించి అక్రమంగా ఇసుక రవాణా చేస్తున్న రెండు ట్రాక్టర్లను అదుపులో తీసుకొని మధిర టౌన్ పోలీస్ స్టేషన్ కు తరలించినట్లు సమాచారం. ఇప్పటికైనా స్థానికంగా ఉన్న సంబంధిత అధికారులు స్పందించి ఇసుక అక్రమ రమణ పై ఉక్కు పాదం మోపవలసిన బాధ్యత ఎంతైనా ఉందని సిపిఐ నాయకులు డిమాండ్ చేస్తున్నారు.

# టీచర్లు సమయపాలన పాటించాలి

## ...జిల్లా విద్యాశాఖ అధికారి సోమశేఖర్ శర్మ   ...తరగతి గదిలో సెల్ ఫోన్ వాడొద్దని హెచ్చరిక



**కల్లూరు, అక్టోబర్ 04( మనం న్యూస్):** ప్రభుత్వ పాఠశాలలపై ప్రజలకు అవగాహన కల్పించాలని పాఠశాలలో విద్యార్థుల సంఖ్యను పెంచేందుకు కృషి చేయాలని జిల్లా విద్యాశాఖ అధికారి సోమశేఖర్ శర్మ అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని గ్రీన్ ఫీల్ మినీ స్టేడియం ఆవరణంలో జరుగుతున్న జిల్లా స్థాయి ఖోఖో జట్ల ఎంపిక ప్రక్రియను ఆయన పరిశీలించారు ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలపై  ప్రజలకు నమ్మకం అవగాహన కల్పించి విద్యార్థుల సంఖ్యను పెంచాల్సిన బాధ్యత ఉపాధ్యాయులదేనని అన్నారు. ఉపాధ్యాయులు సకాలంలో పాఠశాలకు రావడం లేదని, కోఆర్డినేషన్ తో విధులు నిర్వర్తిస్తున్నారని, తరగతి గదిలోనే సెల్ ఫోన్ వాడుతూ వ్యక్తిగత వ్యవహారాలతో కాలయాపన చేస్తున్నారనే ఆరోపణలపై ఆయన స్పందిస్తూ ఎవరైతే సమయపాలన పాటించకుండా ఇష్టానుసారంగా వ్యవహరిస్తారో అటువంటి ఉపాధ్యాయులపై తక్షణమే చర్యలు తీసుకుంటానని సరైన కారణం లేకుండా నిర్లక్ష్యం వహిస్తే వెంటనే ఉన్నతాధికారులతో చర్చించి విధుల్లోంచి తొలగిస్తానని అన్నారు. మండలంలో ప్రతి ప్రభుత్వ పాఠశాలలో ఆకస్మిక తనిఖీలు నిర్వహిస్తామని అన్నారు. ప్రతి నెల ఉపాధ్యాయులు పిల్లల తల్లిదండ్రులతో సమావేశాలు ఏర్పాటు చేసి విద్యా వ్యవస్థ పాఠశాల అభివృద్ధికి దోహదపడాలని తెలిపారు. ప్రభుత్వ లక్ష్యాన్ని నీరు కారిస్తే చర్యలు తప్పవని అన్నారు. ప్రైవేట్ పాఠశాలలో అధిక ఫీజులు వసూలు చేస్తూ ఫీజుల వివరాలు బహిరంగంగా వెల్లడించకుండా గోప్యంగా ఉంచుతూ విద్యార్థుల తల్లిదండ్రులపై ఫీజుల మోత మోగిస్తున్నారని కొన్ని పాఠశాలలకు క్రీడా ప్రాంగణం లేదనే పలు అంశాలపై మాట్లాడుతూ ప్రతి ప్రైవేటు పాఠశాలలో విద్యార్థుల దగ్గర నుండి వసూలు చేస్తున్న ఫీజుల వివరాలను నోటీస్ బోర్డులో బహిరంగంగా ఉంచాలని హెచ్చరించారు. పదో తారీకు లోపు ఉంచకపోతే చట్టపరమైన చర్యలకు బాధ్యులు అవుతారని అన్నారు. అనంతరం ఖోఖో క్రీడాకారులను ఉద్దేశించి మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ చక్కటి క్రీడా ప్రావీణ్యంతో ఆడి జిల్లా స్థాయి నుండి రాష్ట్ర స్థాయి జట్టులో స్థానం సంపాదించుకోవాలని కోరుతున్నట్టు తెలిపారు.

# పేదల ఆశా జ్యోతి నామ

## .. నామ ముత్తయ్య ట్రస్ట్ సేవలు ప్రశంచనీయం    ... సిరిపురం ఆటో అడ్డా డ్రైవర్లకు ఖాకీ చొక్కాలు పంపిణీ



**వైరా రూరల్, అక్టోబర్ 04(మనం న్యూస్)**: పేద, బడుగు వర్గాల ఆశా జ్యోతి ఎంపీ నామ నాగేశ్వరరావు అని రైతు బంధు జిల్లా కన్వీనర్ నల్లమల వెంకటేశ్వరరావు పేర్కొన్నారు. వైరా బస్టాండ్ వద్ద  బుధవారం నామ ముత్తయ్య ట్రస్ట్ నేతృత్వంలో సిరిపురం ఆటో అడ్డా ఆటో డ్రైవర్లకు పెద్ద ఎత్తున ఖాకీ చొక్కాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ముఖ్య అతిధిగా పాల్గొన్న  నల్లమల వెంకటేశ్వర రావు మాట్లాడుతూ ఒక వైపు నామ ప్రజా ప్రతినిధి గా విస్తృత మైన సేవాలందిస్తూనే మరో వైపు తన తండ్రి నామ ముత్త య్య పేరుతో ఏర్పాటు చేసిన ట్రస్ట్ ద్వారా విభిన్న రకాలైన సేవలు అందించడం ఒక చరిత్ర అన్నారు. నామ క్యాంప్ కార్యాలయంలో దరఖాస్తు చేసిన ప్రతి ఒక్కరికీ సీఎంఆర్ ఎఫ్ సాయం అందుతుందని, ప్రతి వారం పేదలకు లక్షలాది రూపాయల ఆర్థిక సాయం చెక్కులు అందిస్తున్న ఘనత నామాది అన్నారు. రానున్న ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థులను మంచి మెజార్టీతో గెలిపించాలని, నామకు అంతా అండగా ఉండి, ఆశీర్వదించా లని నల్లమల పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ వైరా మండల అధ్యక్షులు బాణాల వెంకటేశ్వరరావు, టెలికాం జిల్లా సలహా మండలి సభ్యులు చిత్తారు సింహాద్రి యాదవ్, నాయకులు మోరంపూడి ప్రసాద్, మోరంపూడి బాబూరావు, నామ సేవా సమితి నాయకులు చీకటి రాంబాబు,  ఏదునూరి శ్రీను, సోషల్ మీడియా ఇంచార్జి సింగవరపు నరేష్, ఆటో యూనియన్ అధ్యక్షులు ప్రగిడిల్ల నాగయ్య, కార్యదర్శి ఇనుపనూరి శ్రీనివాసరావు, వాకదాని రాంబాబు, పుల్లారావు, తదితరులు పాల్గొన్నారు.

# ఎస్ఐ సురేష్ ను సన్మానించిన మలేషియా బాధితులు




**ఎర్రుపాలెం అక్టోబర్ 4(మనం న్యూస్):** ఉద్యోగాల పేరుతో మలేషియా వెళ్లి అక్కడ చిక్కుకుపోయిన తమను  స్థానిక ఎస్సై ఎం సురేష్ చొరవతో ఇండియా తీసుకొచ్చిన సందర్భంగా మండల పరిధిలోని రాజుపాలెం గ్రామానికి చెందిన మలేషియా బాధితులు బుధవారం స్థానిక పోలీస్ స్టేషన్లో మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు,రాజుపాలెం ఎంపీటీసీ దోమందుల సామేలు ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా బాధితులు స్వర్ణ వెంకటనారాయణ, స్వర్ణ తిరుపతిరావు, గుమ్మల్ల బాబు మాట్లాడుతూ నూజివీడు కు చెందిన బ్రోకర్లు మాయమాటలతో తామను మలేషియా  తీసుకుపోయి అక్కడ ఎటువంటి పని చూయించ కుండా వదిలేశారని అక్కడ తాము ఎన్నో బాధలు పడ్డామని తమ బాధలను స్థానిక ఎంపీటీసీ దోమందుల సామేలుకు తెలపగా అక్కడి అధికారులతో మాట్లాడి తమను మరలా ఇక్కడకు వచ్చే విధంగా ప్రత్యేక చర్యలు చేపట్టారని తెలిపారు.తమను ఇక్కడికి తీసుకురావడానికి సహాయ సహకారాలు అందించిన దోమందుల సామేలు, స్థానిక ఎస్సై సురేష్ లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నా మన్నారు.ఈ కార్యక్రమంలో స్వర్ణ నాగేశ్వరావు,గుమ్మల్ల రామారావు,ఘనపారపు శ్రీను,స్వర్ణ తిరుపతమ్మ, రాధ తదితరులు పాల్గొన్నారు.

# సీజనల్ వ్యాధుల పట్ల ప్రజల అప్రమత్తంగా ఉండాలి: డాక్టర్ పుష్పలత



**ఎర్రుపాలెం,అక్టోబర్ 4 (మనం న్యూస్):** బనిగండ్లపాడు ప్రాథమిక ఆరోగ్య పరిధిలోని బంజర గ్రామపంచాయతీ నందు వైద్యులు డాక్టర్ పుష్పలత ఆధ్వర్యంలో  వైద్యశిబిరం బుధవారం ఏర్పాటు చేశారు.దీనిలో భాగంగా జ్వరం,జలుబు,దగ్గు,షుగర్,బి.పి వంటి వ్యాధులతో బాధ పడుతున్న 83 మందిని పరిక్షించి వారికి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వైద్యులు పుష్పలత మాట్లాడుతూ సీజనల్ వ్యాధుల పట్ల ప్రజల అప్రమత్తంగా ఉండాలని, వర్షాకాలంలో డెంగ్యూ, మలేరియా,టైఫాయిడ్ వంటి వ్యాధులు ప్రబలే అవకాశం ఉన్నందున ప్రజలంతా అప్రమత్తం గా ఉండాలని పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఇంటి ఆవరణలో ప్లాస్టిక్ వ్యర్థాలు,పాత టైర్లు,వాడి పారవేసిన కొబ్బరిబోండాలు లేకుండా చూసుకోవాలని వివరించారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ బాణావత్ రంగా, హెచ్ఇఓ సదాశివరావు,సూపర్ వైజర్లు జె.వెంకటేశ్వరరావు,  పద్మావతి,హెల్త్  అసిస్టెంట్ శాయిరెడ్డి,సెక్రటరీ నరసింహా,  ఎమ్మెల్ హెచ్ పి కుమారి మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# ఐక్య కార్యాచరణతోనే జర్నలిస్టుల ఇళ్ల స్థలాల సాధన

.. సీపీఐ (ఎం) ఆధ్వర్యంలోని రౌండ్ టేబుల్ సమావేశంలో వక్తలు
... రాజకీయ పక్షాలు, జర్నలిస్టు సంఘాలు, జర్నలిస్టుల హాజరు
... జర్నలిస్టులకు ఉచితంగా లేదంటే అతి స్వల్ప ధరకు ప్లాట్లు ఇవ్వాలి
.. ప్రభుత్వం, కలెక్టర్ స్పదించకపోతే కలెక్టరేట్ ముట్టడి




**ఖమ్మం, అక్టోబర్ 4(మనం న్యూస్) :** ఐక్య కార్యాచరణతో జర్నలిస్టుల ఇళ్ల స్థలాలు సాధించుకుందామని జర్నలిస్టు సంఘాలు, వివిధ రాజకీయ పక్షాల నేతలు, జర్నలిస్టులు పిలుపునిచ్చారు. ప్రభుత్వం జర్నలిస్టుల ఇళ్ల స్థలాల విషయంలో చిత్తశుద్ధి చూపాలని కోరారు. జర్నలిస్టుల కోసం ఖమ్మంలో కేటాయించిన 23 ఎకరాల స్థలానికి అధిక ధర నిర్ణయిస్తూ జారీచేసిన జీవోను రద్దుచేయాలని డిమాండ్ చేశారు. జర్నలిస్టులకు ఉచితంగా లేదంటే అతి స్వల్ప ధరకు ప్లాట్లు ఇవ్వాలని కోరారు. దీనికున్న అవరోధాలను జిల్లా మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ , కలెక్టర్ వి పి గౌతమ్ ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరించాలన్నారు. లేదంటే అఖిలపక్షాలు, జర్నలిస్ట్ సంఘాల ఆధ్వర్యంలో కలెక్టరేట్ ముట్టడికి పిలుపునిస్తామని హెచ్చరించారు. సీపీఐ (ఎం) ఆధ్వర్యంలో ఆ పార్టీ జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు అధ్యక్షతన ఖమ్మంలోని సుందరయ్య భవనంలో బుధవారం నిర్వహించిన రౌండ్ టేబుల్ సమావేశంలో వివిధ పార్టీలు, జర్నలిస్ట్ సంఘాల నేతలు, జర్నలిస్టులు మాట్లాడారు. ఎన్నికల నోటిఫికేషన్ కు సమయం ఆసన్నం అవుతున్న దృష్ట్యా దాదాపు 20 ఏళ్లుగా అపరిష్కృతంగా ఉన్న జర్నలిస్టుల ఇళ్ల స్థలాల సమస్యకు పరిష్కారం చూపాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి నున్న నాగేశ్వరరావు డిమాండ్ చేశారు. ఖమ్మంలో జనవరిలో నిర్వహించిన బీఆర్ఎస్ ఆవిర్భావ సభలో ఏకైక హామీగా జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు ఇస్తామని ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు ప్రకటించారన్నారు. ఈ మేరకు తొలుత ఐదు, ఆ తర్వాత 23 ఎకరాలకు పైగా కేటాయించినా... పది నెలలు అవుతున్నా జర్నలిస్టులకు అందుబాటులోకి రాకపోవడాన్ని తప్పుబట్టారు. జర్నలిస్టులకు ఉచితంగా స్థలాలు ఇస్తామని ప్రకటించిన ప్రభుత్వం దానికి భిన్నంగా జీవో 591 విడుదల చేసి, రూ. కోట్లు చెల్లించాలనడం తగదన్నారు. జర్నలిస్టులకు ఉచితంగా లేదంటే అతి స్వల్ప ధరకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలి.. లేనిపక్షంలో జర్నలిస్టు యూనియన్లు, రాజకీయ పక్షాలతో కలిసి సంఘటితంగా జిల్లా కలెక్టరేట్ ను ముట్టడిస్తామని నున్నా హెచ్చరించారు. జీవో మార్చాలి, లేదంటే రిజిస్ట్రేషన్ వ్యాల్యూ ను బేస్ చేసుకుని కనీస ధరకు జర్నలిస్టులకు ప్లాట్లు ఇవ్వాలని నగర కాంగ్రెస్ అధ్యక్షులు మహ్మద్ జావీద్ పిలుపునిచ్చారు. రూ. కోట్ల విలువ కడితే అంత మొత్తాన్ని సామాన్య జర్నలిస్టులు ఎక్కడి నుంచి తెచ్చి చెల్లిస్తారని సిపిఐ (ఎంఎల్) ప్రజా పంథా జిల్లా కార్యదర్శి గోకినేపల్లి వెంకటేశ్వర్లు ప్రశ్నించారు. ప్రజా సమస్యలపై నిరంతరం వార్తలు రాసే జర్నలిస్టులు గూడు కోసం అడుక్కోవడం బాధాకరమని సిపిఐ జిల్లా నాయకులు శివరామకృష్ణ పేర్కొన్నారు. ప్రభుత్వం, కలెక్టర్ పైన ఒత్తిడి తెచ్చి ఇళ్ల స్థలాలను సాధించాలని పిలుపునిచ్చారు. ఇళ్ల స్థలాలు ఇచ్చి, జర్నలిస్టుల కాలనీలను సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దుతామన్న సీఎం కేసీఆర్ ఆ మాటే మరిచారని టీయూడబ్ల్యూజే (ఐజేయూ) రాష్ట్ర ఉపాధ్యక్షులు కె. రామనారాయణ అన్నారు. రాష్ట్రంలో 25 వేల మంది జర్నలిస్టులు ఉంటే వారిలో 20వేల మంది వరకు ఇళ్ల స్థలాలు రానివారు ఉన్నారని తెలిపారు. జర్నలిస్టుల ఇళ్ల స్థలాల ప్రక్రియను వేగవంతం చేస్తామన్న మంత్రి అజయ్ కుమార్ ఏ మేరకు స్పీడప్ చేశారని టీయూడబ్ల్యూజే (టీజేఎఫ్) జిల్లా ప్రధాన కార్యదర్శి చిర్రా రవి ప్రశ్నించారు. జర్నలిస్టుల ఇళ్ల స్థలాల విషయంలో విధి విధానాలు, నియమ నిబంధనలపై స్పష్టతనివ్వడంలో మొదటి నుంచి ప్రభుత్వం నిర్లక్ష్య వైఖరి అనుసరిస్తుందని టీడబ్ల్యూజేఎఫ్ జిల్లా కార్యదర్శి కొత్తపల్లి శ్రీనివాసరెడ్డి ఆరోపించారు. కనిష్ట స్థానిక ధర ఆధారంగా విశిష్ట అధికారాలతో కలెక్టర్ జర్నలిస్టు ఇళ్ల స్థలాలను కేటాయించే అవకాశం ఉందని కేసీఆర్ హౌసింగ్ సొసైటీ అధ్యక్షులు ఏనుగు వెంకటేశ్వర్లు తెలిపారు. ముందే ప్రక్రియ ప్రారంభమైన నేపథ్యంలో ఎన్నికల నోటిఫికేషన్ జర్నలిస్టుల ఇళ్ల స్థలాలకు అవరోధం కాకపోవచ్చని అభిప్రాయపడ్డారు. తెలంగాణ వచ్చిన తొమ్మిదేళ్లలో అన్ని వర్గాలకు వరాలు కురిసినా జర్నలిస్టులపై మాత్రం ప్రభుత్వం చిన్న చూపు చూస్తోందని సొసైటీ కార్యదర్శి ఖదీర్ పేర్కొన్నారు. జర్నలిస్టుల ఇళ్ల స్థలాల సాధనకు ఐక్య కార్యాచరణ రూపొందించి ముందుకెళ్లాలని సమావేశం తీర్మానించింది. ఈ సమావేశంలో టిడిపి నాయకులు వద్దేల్లి విజయ్, సీపీఐ (ఎంఎల్) ఎన్డీ నేతలు గిరి, వివి రావు, కాంగ్రెస్ జిల్లా నాయకులు దొబ్బల సౌజన్య, సీపీఐ (ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు వై విక్రమ్, యర్రా శ్రీకాంత్, కళ్యాణం వెంకటేశ్వరరావు, జర్నలిస్ట్ సంఘాల నేతలు పల్లా కొండల్ రావు, వనం వెంకటేశ్వర్లు, కనకం సైదులు, ఆవుల శ్రీనివాస్, ఉషోదయం శ్రీనివాస్, సీనియర్ జర్నలిస్టులు వెంకట్రావు, మైస పాపారావు, నర్వనేని వెంకట్రావు, శ్రీధర్, తేనె వెంకటేశ్వర్లు, పారుపల్లి కృష్ణారావు, గుద్దేటి రమేష్, సాతుపాటి రామయ్య, నామ పురుషోత్తం, సాగర్, జి. వెంకటేశ్వర్లు, రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ నగర్ లో దళిత బంధు సంబరాలు



**కల్లూరు, అక్టోబర్ 04(మనం న్యూస్):** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం దళితుల సంక్షేమం కోసం ప్రవేశపెట్టిన దళిత బంధు పథకాన్ని ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య కృషితో అత్యధిక సంఖ్యలో దళితులు ఉన్న సత్తుపల్లి నియోజకవర్గంలో ప్రతిష్టాత్మకంగా అమలు చేయడంపై మేజర్ గ్రామపంచాయతీలోని అంబేద్కర్ నగర్ కు చెందిన దళితులు కేసీఆర్, ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య చిత్రపటాలకు పాలాభిషేకంతో సంబరాలు చేసుకున్నారు. ప్రతి ఒక్క దళిత కుటుంబానికి దళిత బంధు పథకం ఇస్తానని సత్తుపల్లి బహిరంగ సభలో రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి కేటీఆర్ ప్రకటించడంతో, గంట వ్యవధిలోనే ముఖ్యమంత్రి కెసిఆర్ జీవో జారీ చేయడంపై హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా రైతు సమన్వయ సమితి మండల కన్వీనర్ డాక్టర్ లక్కినేని రఘు మాట్లాడుతూ అన్ని వర్గాల ప్రజల సంక్షేమమే రాష్ట్ర ప్రభుత్వ ముఖ్య ఉద్దేశం అని ,దానికోసమే నిరంతరం ముఖ్యమంత్రి కేసీఆర్ పని చేస్తున్నారని అన్నారు. రైతులకు రైతుబంధు, దళితుల సంక్షేమం కోసం దళిత బంధు, మరెన్నో సంక్షేమ పథకాలను అమలు చేస్తూ దేశానికే ఆదర్శంగా నిలిచారని అన్నారు. దళితుల సంక్షేమం కోసం స్థానిక ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య ప్రత్యేక చొరవతో ముఖ్యమంత్రి కేసీఆర్ తో సంప్రదింపులు జరిపి నియోజకవర్గం మొత్తం దళిత బంధు అమలు చేయడంతో దళితుల ఆర్థిక భరోసా కు బీజం పడిందని అన్నారు. ఆర్థిక అభివృద్ధి ద్వారానే సమాజంలో గుర్తింపు వస్తుందని గ్రహించిన సండ్ర వెంకట వీరయ్య నియోజకవర్గ వ్యాప్తంగా దళిత బంధు అమలు అయ్యేలా కృషి చేశారని అన్నారు. నియోజకవర్గంలో ప్రతి దళిత వాడలో దళిత బంధు సంబరాలు జరుగుతున్నాయి అంటే సండ్రా పుణ్యమే అని అన్నారు. ఈ కార్యక్రమంలో నారుమళ్ళ సీతారాములు,ధర్నాసి బాలరాజు,బి ఆర్ ఎస్ మహిళా నాయకురాలు కోటా పుల్లమ్మ, కరుణాకర్ రావు, మేక భద్రాచలం, కనపర్తి చిన్నతల్లి,కోటా చీమడయ్య,ధర్నాసి కర్ణ,రాజు,కె వి, కోటా సబాస్టిన్, ఉబ్బన ప్రభాకర్,మేకా సందీప్, ఉబ్బన కృష్ణ, రాజా అంబేద్కర్ నగర్ వాసులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# దళిత బంధుతో దళిత కుటుంబాల్లో వెలుగులు

.. మున్సిపల్ చైర్మన్ కూసంపూడి మహేష్



**సత్తుపల్లి అక్టోబర్ 04(మనం న్యూస్) :** సత్తుపల్లి నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న దళితులందరికీ దళిత బంధు ఇవ్వాలని నిర్ణయం తీసుకొని జీవో జారీ చేసిన కెసిఆర్ శాసనసభ్యులు సండ్ర వెంకట వీరయ్య చిత్రపటానికి సత్తుపల్లి మున్సిపాలిటీ పరిధిలోని 10 వ వార్డులో పాలాభిషేకం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ మహేష్ మాట్లాడుతూ అర్హులైన దళితులకు ఈ పథకంలో భాగంగా కుటుంబానికి 10 లక్షల రూపాయల చొప్పున ఆర్థిక సహాయం అందజేయబడుతుంది. తమ అభివృద్ధిని తామే నిర్వచించుకునే దిశగా చైతన్యమై, ఉత్పత్తిలో భాగస్వాములైన నాడే దళితుల సాధికారతకు నిజమైన అర్థం లభిస్తుందన్న ఉద్దేశ్యంతో తెలంగాణ ప్రభుత్వం ఈ పథకానికి రూపకల్పన చేసిందనీ పరిశ్రమలను, ఉపాధిని, వ్యాపారాన్ని ఎంచుకుని దళిత సమాజం వ్యాపార వర్గంగా అభివృద్ధి చెందడంకోసం ఈ పథకం ఉపయోగపడుతుందనీ మున్సిపల్ చైర్మన్ మహేష్ అన్నారు,ఈ కార్యక్రమంలో స్థానిక వార్డు కౌన్సిలర్ కంటే నాగలక్ష్మి అప్పారావు, కౌన్సిలర్ గుండ్ర రాఘవేంద్రరావు, బిఆర్ఎస్ నాయకులు వార్డు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# రెండో వార్డులో లేబర్ కార్డ్ శిబిరం



**వైరా టౌన్, అక్టోబర్ 4(మనం న్యూస్) :** వెరా మున్సిపాలిటీ పరిధిలో 2వ వార్డ్ రోజు బుధవారం అ వార్డు కౌన్సిలర్ బత్తుల గీత శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన లేబర్ కార్డు రీ వెరిఫికేషన్ కార్యక్రమంలో వైరా మున్సిపల్ చైర్మన్ సూతకాని జైపాల్ పాల్గొన్నారు. లేబర్ కార్డ్ ప్రాముఖ్యత గురించి వివరించారు. లేబర్ కార్డు ఉన్న ప్రతి ఒక్కరూ సంపూర్ణ ఆరోగ్య పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పలువురు లేబర్ కార్డ్ సిబ్బంది,వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# గుండెపోటుతో సిపిఐ పార్టీ నాయకురాలు మృతి

– నివాళులు అర్పించిన సిపిఐ జిల్లా కార్యదర్శి పోటు ప్రసాద్



**ఖమ్మం రూరల్, అక్టోబర్ 4(మనం న్యూస్) :** ఖమ్మం రూరల్ మండలంలోని గూడూరు పాడు గ్రామనికి చెందిన సిపిఐ సీని యర్ నాయకురాలు చల్ల చిన్నక్క (60) మంగళవారం హైదరాబాద్లోని గాంధీ ఆసుపత్రిలో గుండెపోటుతో మృతి చెందింది. బుధవారం ఇంటికి తీసుకువచ్చిన భౌతికకాయాన్ని సిపిఐ జిల్లా కార్యదర్శి పోటు ప్రసాద్ సందర్శించి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. అదేవిధంగా అరుణ పతాకాన్ని కప్పి, కుటుంబ సభ్యులకు సానుభూతిని తెలియజేశారు. మృతురాలికి భర్త ,కుమారుడు, కూతురు ఉన్నారు . నివాళులర్పించిన వారిలో సిపిఐ మండల కార్యదర్శి పుచ్చకాయల సుధాకర్, సర్పంచ్ బండి ఉపేందర్, గ్రామ శాఖ కార్యదర్శి మారుతి రామారావు, నాయకులు మారుతి రామయ్య ,కర్ణం పెద్ద ఉపేందర్ ,పోడేటి అంజయ్య ,మారుతి కొండలరావు ,బండి ఉపేందర్ ,మారుతి నాగరాజు ,మారుతి నాగేందర్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రియదర్శిని మహిళల కళాశాల లో మహిళా సాధికారత కోసం సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ ప్రారంభం

**ఖమ్మం రూరల్, అక్టోబర్ 4(మనం న్యూస్) :** మహిళా సాధికారత కోసం సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ హనీ వెల్ బహుళ జాతి కంపెనీ మరియు ఐసిటి అకాడమీ వారిచే 15 రోజుల పాటు యుఐపాత్ రోబోటిక్ ప్రాసెస్ ఆటోమేషన్ వర్క్ షాప్ స్థానిక ఖమ్మం రూరల్ మండలంలోని ప్రియదర్శిని మహిళల సాంకేతిక కళాశాలలో 15 రోజులపాటు జరుగనుంది. ఐసిటి అకాడమీ సౌజన్యంతో హనీ వెల్ బహుళ జాతి కంపెనీ ద్వారా యూపీఐ పాత్ రోబోటిక్ ప్రాసెస్ ఆటోమేషన్ మీద నేటి నుండి నాలుగవ సంవత్సర సిఎస్సి, సిఎస్ఎం,ఈసీఈ, ఈఈఈ విద్యార్థినులకు వర్క్ షాప్ నిర్వహించారు. ఈ సందర్భంగా షేక్ గౌస్ పాషా రిలేషన్షిప్ మేనేజర్ ఐ సి టి అకాడమీ వారు మాట్లాడుతూ ఇన్ఫర్మేషన్ అండ్ కమ్యూనికేషన్ టెక్నాలజీ అకాడమీ ఆఫ్ తమిళనాడు అనేది భారత ప్రభుత్వం, తమిళనాడు ప్రభుత్వం కాన్ఫెడరేషన్ ఆఫ్ ఇండియన్ ఇండస్ట్రీ (ఇఐఐ) కన్సార్టియం ద్వారా ఏర్పడిన సంఘం. ఐసిటి ద్వారా ఫ్యాకల్టీ అభివృద్ధి, నైపుణ్యాభివృద్ధి, వ్యవస్థాపక అభివృద్ధి, యువత సాధికారత, డిజిటల్ సాధికారత, ఇండస్ట్రీ ఇన్స్టిట్యూట్ ఇంటరాక్షన్, డిజిటల్ సాధికారత మొదలగు వాటి మీద అధ్యాపకులకు విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించి పలు నైపుణ్యాల మీద శిక్షణ అందించి ఉద్యోగం సాధించడం కోసం కావాల్సిన మెళుకువలు నేర్పించడం జరుగుతుందని, విద్యార్థులకు అధునాతన సాంకేతికతలపై శిక్షణ ఇవ్వడంలో మైక్రోసాఫ్ట్, కాగ్నిజెంట్ మొదలగు బహుళ జాతి సంస్థల నసుండి ఇఖిఖ నిధుల ద్వారా విద్యార్థులను పరిశ్రమకు సిద్ధంగా ఉన్న కంటెంట్ మరియు సైద్ధాంతిక భాగం మరియు సెష్న ప్రయోగాలు చేయడం. అభ్యాసం లేకుండా సాంకేతికతలను నేర్చుకోవడం ప్రభావవంతంగా ఉండదని తెలిపారు. విద్యార్థినులకు ఐ సి టి అకాడమీ రిసోర్స్ పర్సన్స్ టి వెంకట రాఘవ మరియు కిషోర్ కుమార్ లు విద్యార్థినులకు పలు అంశాలపై సిద్ధాంతపరమైన మరియు ఆచరణాత్మకమైన శిక్షణ ఇవ్వడం జరుగుతుందని తెలిపారు.ఈ సందర్భంగా ఐసిటీ అకాడమీ వారు ప్రియదర్శిని మహిళల కళాశాలతో అవగాహన ఒప్పందాన్ని కుదుర్చుకోవడం



జరిగింది.కళాశాల చైర్మన్ డాక్టర్ కాటేపల్లి నవీన్ బాబు మాట్లాడుతూసెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్, మహిళా సాధికారిత కోసం ఐసిటి అకాడమీ వారు తమ కళాశాలను ఎన్నుకోవడం చాలా సంతోషకరమైన విషయమని తెలిపారు మరియు ఐ సి టి అకాడమీ వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. విద్యార్థులలో దాగి వున్న నైపుణ్యాలను వెలికి తీయడమే ఐసిటి అకాడమీ యొక్క ముఖ్య లక్ష్యమని తెలిపారు. కంపెనీ లకు కావాల్సిన నైపుణ్యాలను విద్యార్థులకు నేర్పటం జరుగుతుంది అని తెలిపారు. ఎక్కువ సమయం కష్టపడి వివిధ అప్లికేషన్స్ ను నేర్చుకోవటం ద్వారా అవకాశాలను అందిపుచ్చుకోవటం జరుగుతుందని తెలిపారు. ఈ సందర్భంగా షేక్ గౌస్ పాష ఐసిటి రిలేషన్షిప్ మేనేజర్ ను సత్కరించడం జరిగింది. కళాశాల డైరెక్టర్ ఆఫ్ అకాడమిక్ అట్లూరి వెంకటరమణ మాట్లాడుతూ మారుతున్నటు వంటి పరిస్థితులకు అనుగుణంగా కళాశాల అనేక మార్పులు తీసుకొచ్చిందని. ఈ సందర్భంగా ఐ సీ టీ అకాడమీ వారి తో సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ వారు విద్యార్థులలో వున్న సాంకేతిక నైపుణ్యాలను వెలికి తీయడానికి అరంబించడని తెలిపారు. విద్యార్థులు కొత్త కొత్త టెక్నాలజీల నేర్చుకుని వాటిని పుట్టిన దేశానికి, కళాశాలకు మరియు సంస్థలకు గొప్ప పేరు తేవాలని తెలిపారు. కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ బి గోపాల్ గారు మాట్లాడుతూ సాఫ్ట్వేర్ ట్రెండింగ్ మరియు బూమింగ్ టెక్నాలజీల గురించి చర్చించడానికి ఉత్తమమైన ప్లాట్ఫామ్ ఈ వర్క్ షాప్ ద్వారా అందించటం జరుగుతుందని మరియు వృత్తిపరంగా ధృవీకరించబడిన యు ఐ పాత్ ను నేర్చుకోవడం ద్వారా ఎటువంటి కోడింగ్ నైపుణ్యాలు అవసరం లేకుండా ఉద్యోగాన్ని సాధించడం జరుగుతుందని ఈ 15 రోజుల కార్యక్రమం ద్వారా వివిధ విభాగాలపై విద్యార్థినులకు శిక్షణ ఇవ్వడం జరుగుతుందని, శిక్షణ పూర్తయిన తర్వాత పలు అంశాలపై పలు విభాగాలలో విద్యార్థినులకు పరీక్ష నిర్వహించడం జరుగుతుందని, పరీక్ష లో 70 శాతం పైన మార్కులు సాధించిన విద్యార్థినులకు సర్టిఫికెట్ ఇవ్వడం జరుగుతుందని, ఆ సర్టిఫికేషన్ ద్వారా పలు బహుళ జాతి కంపెనీలలో ఉద్యోగం సాధించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాలకు చెందినటువంటి వివిధ విభాగాల అధిపతులు, అధ్యాపకులు, ట్రైనింగ్ అండ్ ప్లేస్మెంట్ అధికారి మరియు నాలుగో సంవత్సరం విద్యార్థులు పాల్గొన్నారు.

## అంగన్వాడీ కేంద్రంలో సామూహిక సీమంతాలు



**వైరా టౌన్, అక్టోబర్ 4(మనం న్యూస్) :** వైరా మున్సిపాలిటీ పరిధిలో 1వార్డు బీసీ కాలనీ అంగన్వాడీ కేంద్రంలో సామూహిక సీమంతాలను కౌన్సిలర్ మరికంటి దేడి కుమారి చేయించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కేసీఆర్ నాయకత్వంలో మహిళలకు పెద్ద ఎత్తున సంక్షేమ పథకాలు అందుతున్నాయని కళ్యాణ లక్ష్మి కెసిఆర్ కిట్టు ప్రసవించిన తర్వాత ఇచ్చేటువంటి ఆర్థిక సహాయం గానీ అనేక ఇతర కార్యక్రమాలు టిఆర్ఎస్ ప్రభుత్వంలో పెద్ద ఎత్తున జరుగుతున్నాయని అన్నారు. ఈ పథకాలన్నీ మహిళలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## మధ్యాహ్న భోజన కార్మికుల భిక్షాటన



**తిరుమలాయపాలెం, అక్టోబర్ 4 (మనం న్యూస్) :** తిరుమలాయపాలెం మండలంలోని మధ్యాహ్న భోజన కార్మికుల సమ్మె ఆరో రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా మధ్యాహ్న భోజన కార్మికులు ప్రధాన రహదారి గుండా వివిధ షాపులు తిరుగుతూ భిక్షాటన చేసినారు పెండింగ్ లో ఉన్న బిల్లులు రాక మేము అనేక రకాల ఇబ్బందులు పడుతున్న కూడా ఈ తెలంగాణ ప్రభుత్వం పట్టించుకోవటం లేదంటూ బిక్షం ఎత్తుకొని నిరసన తెలిపారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా నాయకులు వశపంగు వీరన్న మాట్లాడుతూ ప్రభుత్వం వెంటనే మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలను పరిష్కరించాలన్నారు. ఈ కార్యక్రమంలో మధ్యాహ్న భోజన కార్మికుల అధ్యక్ష కార్యదర్శులు నాయిని పద్మ గౌడుగు ముత్తమ్మ జీ ఉప్పలమ్మ ఉపేంద్ర సంతోష ప్రమీల వెంకటమ్మ తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టులపై దాడులకు ఐజెయు ఖండన నేడు అంబేద్కర్ సెంటర్ లో ఆందోళన

**ఖమ్మం, అక్టోబర్ 4(మనం న్యూస్ :** పథకం ప్రకారం మీడియా సంస్థలపై, జర్నలిస్టులపై పాలక వర్గాలు దాడులకు పాల్పడుతూ అక్రమ కేసులు పెడుతున్నాయని ఈ ఘటనను టియుడబ్ల్యూజె (ఐజేయు) తీవ్రంగా ఖండిస్తుందని ఖమ్మం జిల్లా కమిటీ తెలిపింది.టియుడబ్ల్యూజె (ఐజేయు) జిల్లా కమిటీ అనుబంధ సంఘాల నాయకులు ఈ మేరకు ఒక సంయుక్త ప్రకటన విడుదల చేశారు. ఢిల్లీలో న్యూస్క్ పోర్టల్ కార్యాలయంపై, జర్నలిస్టులపై మంగళవారం జరిగిన దాడులను విజేయు తీవ్రంగా ఖండిస్తుందని దీనికి నిరసనగా గురువారం ఖమ్మం అంబేద్కర్ సెంటర్లో నిరసన కార్యక్రమానికి సంఘం పిలుపునిచ్చినట్లు వారు తెలిపారు. మీడియా గొంతు నొక్కడానికి జరుగుతున్న ప్రయత్నంలో భాగమే ఈ దాడులని తమకు వ్యతిరేకంగా వార్తలను ప్రచురించిన వారిని ప్రజా సమస్యలను వెలుగులోకి తీసుకు వచ్చిన వారిని పథకం ప్రకారం అక్రమ కేసుల్లో ఇరికిస్తున్నారని టియుడబ్ల్యూజే (ఇజేయు) ఆరోపించింది. ఉదయం 10 గంటలకు జరిగే ఈ నిరసన కార్యక్రమంలో జర్నలిస్టులతో పాటు ప్రజాస్వామిక వాదులు, వివిధ రాజకీయ పార్టీల నేతలు పాల్గొని ఆందోళనను జయప్రదం చేయాలని ఐజయు విజ్ఞప్తి చేసింది. ప్రకటన విడుదల చేసిన వారిలో జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు వనం వెంకటేశ్వర్లు, ఏనుగు వెంకటేశ్వరరావు, ఎలక్ట్రానిక్ మీడియా రాష్ట్ర బాధ్యులు సర్వనేని వెంకట్రావు, ఖదీర్, రాష్ట్ర కమిటీ సభ్యులు మాటేటి వేణుగోపాల్, సామినేని మురారి, ఎలక్ట్రానిక్ మీడియా జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఆవుల శ్రీనివాస్, కనకం సైదులు, ఖమ్మం నియోజక వర్గ యూనియన్ అధ్యక్ష, కార్యదర్శులు మైసా పాపారావు, చెరుకుపల్లి శ్రీనివాస్, ప్రెస్క్లబ్ కార్యదర్శి కూరాకుల గోపి, కోశాధికారి నామా పురుషోత్తం ఉన్నారు.

## రాబోయే తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో జనసేన పోటీ



**పాల్వంచ, అక్టోబర్ 4 (మనం న్యూస్) :** తెలంగాణలో 32 అసెంబ్లీ స్థానాల్లో జనసేన పోటీ చేస్తోందని కొత్తగూడెం నియోజకవర్గ జనసేన ఇంచార్జి వేముల కార్తీక్ తెలిపారు. పాల్వంచ ప్రెస్ క్లబ్ లో బుధవారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ భవిష్యత్ లో టీడీపీ తో పొత్తులు ఉండే అవకాశం ఉందని, ఎన్నికల నోటిఫికేషన్ వచ్చిన తర్వాత పవన్ కళ్యాణ్ వారాహి యాత్ర కూడా కొత్తగూడెం లో ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్వంచ మండలం జనరల్ సెక్రటరీ దేవా గౌడ్ , పాల్వంచ టౌన్ ప్రెసిడెంట్ ముత్యాల బ్రహ్మం , టౌన్ వైస్ ప్రెసిడెంట్ భాస్కర్, లక్ష్మీదేవిపల్లి మండలం ప్రెసిడెంట్ మార్గం సందీప్, మెగా ఫాన్స్ ప్రెసిడెంట్ ఖాసిం , కమిటీ సభ్యులు ప్రసాద్ గౌడ్, రాకేష్ , సాయి గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# క్రీడాభివృద్ధికి ప్రభుత్వ ప్రాధాన్యత : ఎమ్మెల్యే సండ్ర

**సత్తుపల్లి అక్టోబర్ 04(మనం న్యూస్):** సత్తుపల్లి పట్టణపరిధిలోని జెవిఆర్ కళాశాల ప్రాంగణంలో ప్రభుత్వం నుండి వచ్చిన కేసీఆర్ స్పోర్ట్స్ కిట్లను మున్సిపల్ వార్డు కౌన్సిలర్ లకు సత్తుపల్లి శాసనసభ్యులు సండ్ర వెంకట వీరయ్య అందచేశారు. ఈ ఈ సందర్భంగా మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం క్రీడలకు అధిక ప్రాధాన్యతను ఇస్తుందని దానిలోని భాగంగా ప్రతి పాఠశాలలో క్రీడా ప్రాంగణాలు ఏర్పాటు చేశారని తెలియజేశారు. క్రీడా ప్రాంగణానికి అవసరమగు వాలీబాల్ క్రికెట్ కిట్లు, 12 రకాల క్రీడ సామాగ్రిని ప్రభుత్వం మంజూరు చేసిందని వాటిని క్రీడాకారులు సద్వినియోగం చేసుకోని క్రీడలో రాణించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ కే సుజాత,మున్సిపాలిటీ చైర్మన్ కూసంపూడి మహేష్ , గ్రంధాలయ చైర్మన్ కొత్తూరు ఉమామహేశ్వరరావు , టౌన్ బీఆర్ఎస్ అధ్యక్షుడు షేక్ రఫీ , తడకి మళ్ళ



ప్రకాశరావు , కౌన్సిలర్లు మట్టా ప్రసాద్,అద్దంకి అనిల్,నరకుళ్ళ శ్రీనివాసరావు , చాంద్ పాషా ,కంటే అప్పారావు, గుండ్ర రఘు ,దేవర పల్లి ప్రవీణ్,అబ్దుల్లా , నడ్డి ఆనంద్ రావు,తదితరులు పాల్గొన్నారు.

## సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలి

..మణుగూరు సిఐ ఏ రమాకాంత్

**మణుగూరు, అక్టోబర్ 4 (మనం న్యూస్) :** అన్ని అవసరాల కోసం టెక్నాలజీ పై ఆధారపడుతున్న ఈ కాలంలో సైబర్ నేరాల పట్ల విద్యార్థుల అవగాహన కలిగి ఉండాలని మణుగూరు సర్కిల్ ఇన్స్పెక్టర్ రమాకాంత్ అన్నారు. ప్రభుత్వ డిగ్రీ కళాశాల మణుగూరు ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ బి శ్రీనివాస్ అధ్యక్షతన ఏర్పాటుచేసిన సైబర్ నేరాలు ర్యాగింగ్ నిరోధక కార్యక్రమంలో పాల్గొన్న సిఐ రమాకాంత్ మాట్లాడుతూ అనేక సందర్భాలలో మానవునిలోని ఆశలను ఆసరాగా చేసుకుని సైబర్ నేరగాళ్లు విజృంభిస్తున్నారని కావున వాటి పట్ల విద్యార్థులు అవగాహన కలిగి ఉండి జాగ్రత్తతో ఉంటేనే సెల్ఫోన్ వినియోగంలో మరియు ఆధునిక టెక్నాలజీ వినియోగంలో విజయవంతం అవుతారని లేకపోతే తీవ్ర నష్టం పొందాల్సి ఉంటుందని హెచ్చరించారు. ఈ సందర్భంగా తమ వద్దకు వచ్చిన అనేక కేసులను వివరిస్తూ వాటి ద్వారా విద్యార్థులను చైతన్యవంతం చేయడం జరిగింది. నేరం జరగకుండా కాపాడుకోవడం ద్వారానే మనం జాగ్రత్తగా ఉండాలని అన్నారు. అదేవిధంగా ర్యాగింగ్ పట్ల నిషేధం ఉందని విద్యార్థులు జూనియర్ విద్యార్థులను పరిచయ కార్యక్రమాల కోసం గానీ ఇతర ఏరకంగా గాని ఇబ్బందులకు గురి చేస్తే వారిని అనేక సెక్షన్ల ద్వారా తీవ్రంగా శిక్షించడం జరుగుతుందని సెక్షన్లను శిక్షలను వివరించారు. ఈ కార్యక్రమంలో అతిథిగా పాల్గొన్న తాసిల్దార్ రాఘవరెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు తమ ఓటు హక్కును వినియోగించుకొని సమర్థవంతమైన ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడంలో భాగస్వాములు అవ్వాలని కోరారు కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ బి శ్రీనివాస్ మాట్లాడుతూ అనేక సందర్భాల్లో తెలివైన వ్యక్తులు సైతం సైబర్ నేరగాళ్ల చేతిలో బలవుతున్నారని అటువంటి జరక్కుండా ఉండడానికి అవసరమైన అనేక రకాల మెలుకువలు అవసరమని అన్నారు. ముఖ్యంగా సైబర్ నేరాల పట్ల జాగ్రత్తగా ఉండాలని ఎవరైనా సైబర్ నేరాలకు పాల్పడితే కఠిన శిక్షలకు గురి అవుతారని అటువంటి ఆకర్షణలకు లోన్



కావద్దని విద్యార్థులను హెచ్చరించారు. ప్రభుత్వ డిగ్రీ కళాశాల మణుగూరు నందు ర్యాగింగ్ నిషేధం కొరకు అనేక చర్యలు చేయడంలో భాగంగానే మణుగూరు పోలీస్ వారి ఆధ్వర్యంలో అనేక కార్యక్రమాలను కళాశాలలో నిర్వహించడం జరుగుతుందని అందులో భాగంగానే సైబర్ క్రైమ్ మరియు ర్యాగింగ్ నిరోధక చట్టాలపై అవగాహన కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. డిగ్రీ కళాశాలలో ప్రిన్సిపాల్ చైర్మన్గా యాంటీ ర్యాగింగ్ కమిటీ ఏర్పాటు చేయడం జరిగిందని ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## గ్రామీణ ప్రాంత యువతకు క్రీడా సామాగ్రి పంపిణీ

...మహిళలకు బతుకమ్మ చీరల పంపిణీ
.. ఎంఎల్ఏ హరిప్రియ నాయక్

**ఇల్లందు, అక్టోబర్ 04 (మనం న్యూస్):** ఇల్లందు మండల పరిషత్ కార్యాలయ సమావేశ మందిరంలో బుధవారం ఏర్పాటు చేసిన ప్రత్యేక సమావేశంలో గ్రామీణ యువతకు క్రీడా సామాగ్రిని, ఆడపడుచులకు బతుకమ్మ చీరలను ఎంఎల్ఏ హరిప్రియా నాయక్ పంపిణీ చేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ తెలంగాణ వచ్చాక పల్లెల రూపురేఖలు మారాయన్నారు... పల్లె ప్రగతి, పట్టణ ప్రగతి మన తెలంగాణ రాష్ట్రంలోనే పల్లెల్లో పట్టణాల్లో నివసిస్తున్నటువంటి ఎంతోమంది జీవితాల్లో మార్పులు తీసుకొచ్చిన ఘనత కేసీఆర్దన్నారు. గత 9 సంవత్సరాల క్రితం మన పల్లెల్ని చూసుకుంటే ఏ విధంగా ఉండేవి ఇప్పుడు మనం చూస్తే ఏ విధంగా ఉన్నాయో మనందరికీ కూడా కళ్ళకు కట్టినట్టుగా కనిపిస్తుందన్నారు. అలాగే పట్టణాల్లో వార్డుల సైతం ఎంతో పరిశుభ్రంగా మారాయని ఒక గ్రామానికి, ఒక పట్టణానికి సౌకర్యాలు ఏమేమి అవసరం ఉన్నాయో వాటన్నిటిని కూడా పల్లె ప్రగతి, పట్టణ ప్రగతి కార్యక్రమం లో మనకు గౌరవ ముఖ్యమంత్రి అందించారన్నారు. గ్రామాల్లో యువత కోసం క్రీడా ప్రాంగణాలు, మంచి ఆరోగ్యం కోసము పల్లె ప్రకృతి వనాలను ఏర్పాటు చేశారన్నారు ..ప్రతి గ్రామంలో ఒక క్రీడా ప్రాంగణాన్ని ఏర్పాటుచేసి గ్రామీణ ప్రాంతాల్లో మనం చూస్తే ఆదివాసి బిడ్డలు వాలీబాల్, కబడ్డీ ఆటలు బ్రహ్మాండంగా ఆడుతూన్నారని అలాంటి వారికి ఆడుకునే వెసులుబాటు లేక ఎంతో మంది వాళ్ళ సామర్థ్యం అక్కడే బయటికి రాకుండా మరుగున పడిపోతున్నారని, ఈ రోజున గ్రామీణ యువతకు క్రీడ ప్రాంగణాలను ఏర్పాటు చెయ్యడం ,సీఎం కేసీఆర్ మన గ్రామీణ యువత తక్కువ కాదు అని... చూపించగలిగారన్నారు. ఇల్లందులో మొదటిసారిగా ప్రో కబడ్డీ ద్వారా ఆనాడు స్టేట్ లెవల్ కబడ్డీ పోటీలు పెట్టామనీ.. అన్ని జిల్లాల నుంచి వచ్చిన క్రీడాకారుల్లో మన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధిక మొత్తం లో మన క్రీడాకారులు ఆటలను గెలవడం చూసామన్నారు... ఈ రోజు మండలంలో



గ్రామీణ యువతకు క్రీడా కిట్స్ అందజేయడం చాలా సంతోషంగాఉంద న్నారు. మహిళలు ఎంతో ఉత్సాహంగా జరుపుకునే బతుకమ్మ పండుగకు ఆడబిడ్డలందరూ కొత్త చీరలు ధరించాలనే ఉద్దేశంతో సీఎం కేసీఆర్ 2017 నుంచి బతుకమ్మ చీరల పంపిణీ పథకాన్ని ప్రారంభించారని తెలిపారు. ఇంతటి సహాయ సహకారాలు అందిస్తున్న సీఎం కేసీఆర్ ని మరో మారు అందరూ ఆశీర్వదించవలసిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ చైర్మన్ దిండిగల రాజేందర్ ఎంపీడీవో ఎంఆర్ఓ మున్సిపల్ చైర్మన్ దమ్మలపాటి వెంకటేశ్వరరావు దాష్యం ప్రమోద్ కుమార్ జనగాం కోటేశ్వరరావు చీమల నాగరత్నం ఉమా తదితరులు పాల్గొన్నారు.

## యువతకు క్రీడ పరికరాలు అందజేసిన ఎమ్మెల్యే వీరయ్య ,ఎమ్మెల్సీ తాత మధు

**భద్రాచలం, అక్టోబర్ 4 (మనం న్యూస్ ):** భద్రాచలం నియోజక వర్గం పరిధిలో తెలంగాణ క్రీడా ప్రాంగణాలకు క్రీడా పరికరాలు క్రీడాకారులకు టీ షర్ట్ లను బుధవారం నాడు భద్రాచలం రైతు వేదిక నందు జరిగిన కార్యక్రమంలో శాసన సభ్యులు పోదెం వీరయ్య, శాసన మండలి సభ్యులు తాత మధుసూదన్ చేతుల మీదుగా పంపిణీ చేశారు. నియోజకవర్గ పరిధిలో భద్రాచలం, దుమ్ముగూడెం, చర్ల మూడు మండలాలకు కలిపి 100 క్రీడా పరికరాల కిట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో దుమ్ముగూడెం మండలం జడ్పిటిసి తెల్లం సీతమ్మ, ఎంపీపీ కొర్సా లక్ష్మి , జిల్లా యువజన క్రీడాభివృద్ధి అధికారి యం. పరందామ రెడ్డి, జిల్లా సహకార అధికారి వెంకటేశ్వర్లు,



దుమ్ముగూడెం, చర్ల మండలం సర్పంచులు, ఎంపీడీవోలు లు, పిఎంలు ఇతర అధికారులు, క్రీడాకారులు పాల్గొన్నారు.

## ఐ ఆర్ విషయంలో ఉద్యోగులు అసంతృప్తి

**దమ్మపేట, అక్టోబర్ 4(మనం న్యూస్:** రాష్ట్ర ఉద్యోగులకు, పెన్షనర్లకు ఊహలకు అందని రాష్ట్ర ప్రభుత్వం ఐ ఆర్ ఫైవ్ పర్సంటేజ్ ప్రకటించి ఉద్యోగులను ఇస్మయానికి గురిచేసిందని దమ్మపేట గ్రామానికి చెందిన విశ్రాంతి ఉద్యోగుల కార్యదర్శులు రావు వెల్లి అజయ్ కుమార్, చక్రపు సూర్యనారాయణ పేర్కొన్నారు. సుమారు 15 నుంచి 18 శాతానికి ఇస్తారని ఆశించినప్పటికీ ఫైవ్ పర్సంటేజ్ ప్రకటించటం చాలా దారుణమని వారన్నారు పెద్ద మనసుతో ముఖ్యమంత్రి కేసీఆర్ పునర్ ఆలోచన చేయాలని వారు విజ్ఞప్తి చేశారు తప్పనిసరిగా తమ విన్నపాన్ని మన్నించి తప్పనిసరిగా న్యాయం చేస్తారని వారు ఆశిస్తున్నట్లు తెలిపారు.

## ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ ని కలిసిన దళిత జర్నలిస్టు ఫోరం నాయకులు



**భద్రాద్రి కొత్తగూడెం, అక్టోబర్ 4 (మనం ప్రతినిధి):** దళిత జర్నలిస్టుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ, ఫోరం రాష్ట్ర అధ్యక్ష ఉపాధ్యక్షులు తెలంగాణ రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ ఏర్పుల నరోత్తంను బుధవారం మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. ఈ సందర్భంగా దళిత జర్నలిస్టుల ఫోరం రాష్ట్ర అధ్యక్షుడు కాశపోవు జాన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు రత్నకుమార్ లు రాష్ట్ర నాయకత్వంతో కలిసి పలు సమస్యలపై వినతులు అందచేసారు. దళిత జర్నలిస్టులకు ఎటువంటి కండిషన్స్ లేకుండా డబుల్ బెడ్ రూంలతోపాటు, దళిత బంధు పథకాన్ని వర్తింపజేయాలని ఈ విషయాన్ని రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లాలని ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ ను కోరారు. దీంతోపాటు ఎస్సీ కార్పొరేషన్ ద్వారా అమలు చేసే పలు పథకాలను లబ్ధిదారులకు త్వరగా అందే విధంగా చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా విజ్ఞప్తి చేశారు. దీంతోపాటు ప్రతి ఆర్థిక సంవత్సరం కేటాయించిన నిధులను అదే ఏడాది ఖర్చు చేసే విధంగా చర్యలు తీసుకోవాలని ఆ విధంగా అధికారులకు ఆదేశాలు ఇవ్వాలని కోరారు. వీటితోపాటు అనేక సమస్యలను ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ దృష్టికి తీసుకు వెళ్లారు. దళితుల సమస్యలను సాధ్యమైనంత త్వరగా పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటానని ఆయన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షునితో పాటు రాష్ట్ర ఉపాధ్యక్షులు రత్న కుమార్ జగత్ ప్రకాష్, పెద్దిగారి స్వామి, బందారు రాజు, సంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు యాదగిరి, తదితర జర్నలిస్టులు పాల్గొన్నారు.

## గృహలక్ష్మి పథకం రామవరానికి వర్తింప చేయాలి

**– నిబంధనలు సడలించి గృహలక్ష్మి వర్తింపచేయాలి**

**– పదో వార్డ్ కౌన్సిలర్ మునిగడప పద్మ డిమాండ్**

**భద్రాద్రి కొత్తగూడెం, అక్టోబర్ 4 (మనంప్రతినిధి):** ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో రామవరానికి ఇందిరమ్మ ఇండ్లు మంజూరైతే, కొట్లాడి సాధించుకున్న స్వరాష్ట్ర తెలంగాణలో రామవరం ప్రాంత కుటుంబాలకి గృహ లక్ష్మీ పథకంలో



అర్హత సాధించకపోవడం రామవరం ప్రాంత ప్రజలు చేసుకున్న దురదృష్టమా ? అని పదో వార్డ్ కౌన్సిలర్ మునిగడప పద్మ ఆవేదన వ్యక్తం చేశారు. బుధవారం స్థానిక పదో వార్డులో జరిగిన మహిళా సమావేశంలో మునిగడప పద్మ మాట్లాడుతూ, కొత్తగూడెం మున్సిపాలిటీ ఒకటే చట్టమా? లేదా రెండా అంటూ ప్రశ్నించారు. రామవరం ప్రాంతం 1/70 , సింగరేణి ల్యాండ్ అంటూ రామవరం ప్రాంత ప్రజలకి గృహలక్ష్మిలో అర్హత లేదంటూ అధికారులు రామవరంలో ఉన్న ఏడు వార్డులకు తీరని అన్యాయం చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. మున్సిపాలిటీ ఒక్కటే, రెండు చట్టాలు ఏంటని ఆమె ప్రశ్నించారు. గత ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో రామవరం ప్రాంతంలో ఇప్పుడున్న స్థానిక శాసనసభ్యులు ఆనాడు రామవరం నాగయ్య గడ్డలో వెయ్యి మందికి స్థలాలు పంపిణీ చేసి దానిలో ఇందిరమ్మ గృహాలు ఇచ్చి, అలాగే సొంత స్థలాల్లో ఇల్లు కట్టుకున్న వారికి కూడా సుమారు 9 వందల మందికి ఇందిరమ్మ గృహాలు మంజూరు చేస్తే ఆరోజు ప్రజలు సంతోషంగా గృహ నిర్మాణాలు చేసుకున్నారని అన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లోనే రామవరం ప్రాంతానికి న్యాయం జరిగిందా అని ఈరోజు ప్రజలు చర్చించుకుంటున్నారని ఆమె అన్నారు. సాధించుకున్న తెలంగాణలో ఈరోజు గృహలక్ష్మి లేకపోవడం ఈ ప్రాంత ప్రజలు చేసుకున్న పాపమా అని ఆమె ప్రశ్నించారు . ఆనాడు లేని నిబంధనలు సాధించుకున్న తెలంగాణలో ఏంటని ఆవేదన వ్యక్తం చేశారు .ఇప్పటికైనా ఉన్నతాధికారులు ,స్థానిక ప్రజాప్రతినిధులు రామవరం ప్రజల ఆవేదనని దృష్టిలో పెట్టుకొని రామవరం ప్రాంతానికి ఎలాంటి నిబంధన లేకుండా గృహలక్ష్మి పథకాన్ని వర్తింపచేయాలని ఆమె ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో మహిళలు బానోతు జానకి, కెత పుష్ప, డి సీత, బేబీ, పద్మ పాల్గొన్నారు.

## జెడ్పీటీసీని పరామర్శించిన ఎమ్మెల్యే రేగ కాంతారావు

**ఆళ్లపల్లి, అక్టోబర్ 4 (మనం న్యూస్) :** ఆళ్లపల్లి మండల జెడ్పిటిసి కొమరం హనుమంతరావు గత కొన్ని రోజులుగా అనారోగ్యం కారణంగా హైదరాబాద్ లోని సోమాజిగూడ యశోద హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న విషయం తెలుసుకున్న తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్పు పినపాక శాసనసభ్యులు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు ఎమ్మెల్యే రేగా కాంతారావు బుధవారం హాస్పిటల్ కి వెళ్లి ఆయనను పరామర్శించడం జరిగింది. అనంతరం ఆయన ఆరోగ్య పరిస్థితిని వైద్యుల ద్వారా అడిగి తెలుసుకొని మెరుగైన వైద్యం అందించాలని వైద్యులకు సూచించారు.



## న్యాయవాదులకు ఇళ్ల స్థలాలు కేటాయించాలి

### ఎమ్మెల్యే హరిప్రియ నాయక్‌కు బార్ అసోసియేషన్ వినతి

**ఇల్లందు, అక్టోబర్ 04 (మనం న్యూస్):** ఇల్లందు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో బుధవారం ఇల్లందు బార్ అసోసియేషన్, బిఆర్ఎస్ పార్టీ లీగల్ సెల్ న్యాయ వాదులు ఆధ్వర్యంలో ఇల్లందు నియోజకవర్గ అభివృద్ధి ప్రదాత బానోత్ హరి ప్రియ నాయక్ కి ముఖ్యమంత్రివర్యులు కేసీఆర్ టికెట్ కేటాయించడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ శాలువాతో సత్కరించారు. అనంతరం ఇల్లందు న్యాయవాదులకు ఇళ్ల స్థలాల కేటాయించాల్సిందిగా మెమొరండం అందజేసినారు. ఈ కార్యక్రమంలో ఇల్లందు బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ మామిడి సత్య ప్రకాష్, బిఆర్ఎస్ లీగల్ సెల్ ప్రెసిడెంట్ వరాల నరసింహారావు , ఎగ్జిక్యూటివ్ బాడీ జనరల్ సెక్రటరీ కీర్తి కార్తిక్, బార్ మెంబర్స్, ప్రభుత్వం న్యాయవాది కలవల సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.



## జిల్లా కోర్ట్ హాల్ లో 'అండర్ ట్రయల్ రివ్యూ కమిటీ' సమీక్ష సమావేశం

**భద్రాద్రి కొత్తగూడెం, అక్టోబర్ 4 (మనం ప్రతినిధి):** తెలంగాణ రాష్ట్ర న్యాయ సేవ అధికార సంస్థ, హైదరాబాద్ మరియు నల్సా వారి ఆదేశాల ప్రకారం అండర్ ట్రయల్ రివ్యూ కమిటీ క్యాంపెనింగ్ లో భాగంగ సమీక్ష సమావేశాన్ని బుధవారం జిల్లా కోర్ట్ హాలులో జిల్లా ప్రధాన న్యాయమూర్తి పాటిల్ వసంత్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా అర్హత ఉన్న విచారణ ఖైదీల విడుదల అంశం పైన సమావేశాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కొత్తగూడెం మొదటి అదనపు జిల్లా జడ్జి ఎం.శ్యాం శ్రీ, జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ కార్యదర్శి జి.భానుమతి, కొత్తగూడెం ఓఎస్డి, కొత్తగూడెం డిస్టిక్ క్రైమ్ బ్రాంచ్ డిఎస్పి, ఖమ్మం డిస్టిక్ జైలర్ జి.లక్ష్మీనారాయణ, భద్రాచలం స్పెషల్ సబ్ జైల్ సుపరిండెంట్ ఉపేందర్, ఇల్లందు స్పెషల్ సబ్ జైలు సూపర్డెంట్ చంద్రశేఖర్, చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ వి.పురుషోత్తం, డిప్యూటీ కౌన్సిల్ పి.నిరంజన్ రావు, ఏ జి పి బాబురావు, జ్యోతి విశ్వకర్మ, నాగ స్రవంతి, జిల్లా కలెక్టర్ సూపరింటెండెంట్, లైజన్ ఆఫీసర్ వీరబాబు, హరి గోపాల్ తదితరులు పాల్గొన్నారు.



## బాధ్యతలు స్వీకరించిన న్యాయమూర్తులు

**భద్రాద్రి కొత్తగూడెం, అక్టోబర్ 4 (మనంప్రతినిధి):** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, కొత్తగూడెం రెండవ అదనపు జ్యుడీషియల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ గా నియమితులైన కే సాయి శ్రీ బుధవారం మొదటి అదనపు జ్యుడిషల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ ఎ.సుచరిత నుండి బాధ్యతలు స్వీకరించారు. ఆమె మచిలీపట్నంలో ఇంటర్, డిగ్రీ పూర్తి చేసి ఆంధ్ర యూనివర్సిటీ నుండి బి ఎల్ పట్టా పొందారు. మూడవ అదనపు జ్యుడీషియల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ గా వాంకుడావత్ శివ నాయక్ ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి బత్తుల రామారావు నుండి బాధ్యతలు స్వీకరించారు. ఆయన ఉస్మానియా యూనివర్సిటీలో ఎల్ఎల్బి పట్టా పొందారు తదుపరి ఐఐటీ ఖరగ్పూర్ లో మాస్టర్ ఆఫ్ లా పట్టా పొందారు.





## రేగా కృషితో ఆదివాసి గ్రామంలో విద్యుత్ కాంతులు...

### ఎంపీపీ రేగా కాళిక..

### పలు అభివృద్ధి పనులు ప్రారంభం..

### కళ్యాణ లక్ష్మి, స్పోర్ట్స్ కిట్లు పంపిణీ..



**కరకగూడెం, అక్టోబర్ 4 (మనం న్యూస్):** కరకగూడెం మండలంలోని బట్టుపల్లి గ్రామపంచాయతీ నందు 5 లక్షల వ్యయం, గొల్లగూడెం గ్రామపంచాయతీ నందు ఆరు లక్షల వ్యయంతో నూతన కరెంటు లైన్ నిర్మాణం పనులకు ఎంపీపీ రేగా కాళిక చేతుల మీదుగా ఓపెనింగ్ చేయడం జరిగింది.ఎంపీడీవో కార్యాలయం నందు 16 గ్రామ పంచాయతీలకు చెందిన యువతకు తెలంగాణ క్రీడా ప్రాంగణములకు కేసిఆర్ స్పోర్ట్స్ కిట్టు పంపిణీ ఎంపీపీ రేగా కాళిక చేతుల మీదుగా పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా మీరు మాట్లాడుతూ. తెలంగాణఅభివృద్ధి చెందాలంటే కేవలం కేసీఆర్ ప్రభుత్వం ప్రవేశ పెడుతున్న పథకాల ద్వారానే అని, అదేవిధంగా క్రీడాకారులను ప్రోత్సహించ డంలో తెలంగాణ రాష్ట్రం, ప్రభుత్వ విప్ రేగా కాంతరావు. ఎప్పుడూ ముందుంటారని తెలంగాణలోని యువతకు బంగారు భవిష్యత్తు కేవలం కేసీఆర్ ప్రభుత్వం ద్వారానే అని ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ కరకగూడెం మండల అధ్యక్షులు రావుల సోమయ్య, తహశీల్దార్ శ్రీనివాస రావు ,ఎంపీడీవో నరేష్ , కరెంట్ సబ్ ఇంజనీర్ నరేష్ రెడ్డి , పద్మారావు, సర్పంచ్ల సంఘం అధ్యక్షులు పాయం నరసింహారావు,సర్పంచులు ఊకే రామనాథం, జవాజి రాధా సమ్మయ్య, సావిత్రి సారయ్య, బత్తిని నరసింహారావు కుంజ వసంతరావు, పోలె బోయిన నరసింహారావు, పోలె బోయిన పాపక్కగారు, భూక్య భాగ్యలక్ష్మిగారు, గుగ్గల నాగమణి తాటి సరోజిని, యువజన అధ్యక్షులు గుడ్ల రంజిత్ కుమార్ , సోషల్ మీడియా అధ్యక్షులు చిట్టిమల్ల ప్రవీణ్ కుమార్, నిట్ట ప్రభాకర్గారు, కొండగొర్ల నరసింహారావు క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.



## ప్రభుత్వాసుపత్రిలోని సమస్యలు పరిష్కరించాలి

### పిఓడబ్ల్యూ రాష్ట్ర నాయకురాలు చంద్ర అరుణ

**ఇల్లందు, అక్టోబర్ 04 (మనం న్యూస్):** ఇల్లందు ప్రగతిశీల మహిళా సంఘం పిఓడబ్ల్యూ ఆధ్వర్యంలో బుధవారం ఇల్లందు ప్రభుత్వ ఆస్పత్రిని సందర్శించి సర్వే నిర్వహించారు. ఈ సందర్భంగా పిఓడబ్ల్యూ రాష్ట్ర నాయకురాలు చంద్ర అరుణ, పిఓడబ్ల్యూ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు వై సావిత్రి లు మాట్లాడుతూ ఏజెన్సీ ప్రాంతానికి వంద పడకల ఆసుపత్రి అని చెప్పుకుంటున్న ఇల్లందు హాస్పిటల్ లో పలు సమస్యలు నెలకొన్నాయని అన్నారు. ఈ 100 పడకల ఆసుపత్రికి 37.50 కోట్లు శాంక్షన్ అయినా నిర్మాణ పనులు చేపట్టకపోవడం విచారకరమన్నారు. గత సంవత్సర కాలం నుంచి మెడిసిన్ కొనుగోలుకు బడ్జెట్ కేటాయించకపోవడం దుర్మార్గమన్నారు. కనీసం మంచినీటి వసతి, ఇంటర్నల్ డ్రైనేజీ వసతులు లేక రోగులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఇప్పటికైనా పాలకులు ఈ ఆసుపత్రి సమస్యలపై స్పందించాలని డిమాండ్ చేశారు. వంద పడకల ఆసుపత్రి, వసతులు అన్ని ఉన్నాయని గొప్పలు చెప్పుకుంటున్న పాలకులు కనీసం రెగ్యులర్ డాక్టర్లను నియమించకపోవడం బాధాకరం అన్నారు. ఇప్పటికైనా పాలకులు స్పందించి ఇల్లందు ఆసుపత్రిలోని సమస్యల పరిష్కారానికి ఆలోచన చేయాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రగతిశీల మహిళా సంఘం జిల్లా నాయకురాలు కోర ముత్తక్క, పార్వతి, కుమారి, సరిత తదితరులు పాల్గొన్నారు.



## మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలపై ఎమ్మెల్యేకి వినతి

**ఇల్లందు, అక్టోబర్ 04 (మనం న్యూస్):** ఇల్లందు సిఐటియు నాయకుల ఆధ్వర్యంలో మధ్యాహ్న భోజన కార్మికులు స్థానిక ఎమ్మెల్యే హరిప్రియ నాయకులు తమ సమస్యలను పరిష్కరించాలని కోరారు. పలు సమస్యలతో కూడిన పత్రాలు అందజేశారు, ఈ సందర్భంగా సిఐటి నాయకులు ఎస్ ఏ నబి మాట్లాడుతూ గత వారం రోజులుగా మధ్యాహ్న భోజన కార్మికులు నిరవధిక సమ్మె చేస్తున్నారని,. అందులో భాగంగా బుధవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం వరకు ప్రదర్శన నిర్వహించి ఎమ్మెల్యే హరిప్రియ నాయక్ కి తమ సమస్యలు పరిష్కరించాలని వినతిపత్రం అందచేసినట్లు తెలిపారు. కనీస వేతనం అమలు చేయాలని పెండింగ్ బిల్లులు వెంటనే చెల్లించాలని కొత్త మెనూ ప్రకారం బడ్జెట్ పెంచి మెనూ అమలు చేయాలని గుడ్లు ప్రభుత్వమే సరఫరా చేయాలని యూనిఫాం కాటన్ వస్తువులు ఐడి కార్డులు ఈఎస్ఐ, పిఎఫ్, ఇన్సూరెన్స్, రిటైర్మెంట్ బెనిఫిట్, పెన్షన్స్ సౌకర్యం కల్పించాలని వారు విన్నవించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు అబ్దుల్ నబీ, తాళ్లూరి కృష్ణ, సుల్తాన, కుమారి, ఈసం రాణి, నజ్మా, పాంబోయిన లక్ష్మి, ఐలమ్మ, జయ, యాదమ్మ, సరిత, విజయ, లక్ష్మి, పద్మ, పాల్గొన్నారు.





# మహబూబాబాద్

## మహిళల ఆత్మ గౌరవానికి ప్రతీక బతుకమ్మ చీర

### ఎంపీపీ ఈదురు రాజేశ్వరి



**పెద్దవంగర, అక్టోబర్ 4(మనం న్యూస్):** మహిళల సంక్షేమమే ధ్యేయంగా మహిళల ఆత్మగౌరవానికి ప్రతీక బతుకమ్మ చీర అని ఎంపీపీ ఈదురు రాజేశ్వరి అన్నారు. బుధవారం రోజున మండలంలోని చిట్యాల గ్రామంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతి సంవత్సరం అందిస్తున్న బతుకమ్మ చీరలను మహిళలందరికీ పంచారు, ఈ కార్యక్రమంలో మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ఈదురు ఐలయ్య, ఉపసర్పంచ్ ఈదురు లచ్చమ్మ, పంచాయతీ కార్యదర్శి రాజు, వార్డు సభ్యులు వసంత, కొమురెల్లి, మంజుల, మాజీ వార్డు సభ్యులు సోమన్న, వెంకటయ్య, హరీష్, వల్లపు పరమేష్, మహేష్, సిఏలు రాయిపల్లి మమత, స్వాతి, అనసూయ తదితరులు పాల్గొన్నారు.

## సిఐటియులో చేరిన అంగన్వాడి టీచర్లు



**మహబూబాబాద్, అక్టోబర్ '4 (మనం న్యూస్):** మండలంలోని కంబాలపల్లి సెక్టార్ అంగన్వాడీలు బిఆర్టీయు నుండి సిఐటియులో బుధవారం సిఐటియు జిల్లా కార్యదర్శి కుంట ఉపేందర్ సమక్షంలో చేరారు. ఈ సందర్భంగా వారికి సిఐటియు కండువాలు కప్పి సాదరంగా సంఘంలోకి ఆహ్వానించారు. అనంతరం కుంట ఉపేందర్ మాట్లాడుతూ. అంగన్వాడీల నిరవధిక సమ్మెతో పోరాటాలు ఉవ్వెత్తున జరుగుతున్న సందర్భంలో మండలంలోని అంగన్వాడీల చేరిక మరింత ఉత్సాహానిస్తుందని, పోరాడే శక్తిని పెంచిందని ఆయన సంతోషం వ్యక్తం చేశారు. అంగన్వాడీల న్యాయమైన సమస్యల పరిష్కారానికి చలో హైదరాబాద్ వెలుతున్న అంగన్వాడీలను, సిఐటియు నాయకులను జిల్లాలో వివిధ మండలాల్లో అక్రమంగా అరెస్టు చేయడాన్ని ఆయన తీవ్రంగా ఖండించారు. రానున్న రోజుల్లో అంగన్వాడీ హక్కుల పరిరక్షణకై, కోరికల సాధనకై కృషి చేయాలని కోరారు. సిఐటియులో చేరిన వారిలో సూదనపు స్వరూప, గునిగంటి భాగ్యమ్మ, సోలం సీతారావమ్మ, భానోత్ స్వరూప, తాటి రజిత, బిల్లిపాటి ప్రమీల, సోలం కళావతి, కొప్పుల సుహాసిని, మాళోత్ సునీత, ముత్యాల రాజ్యలక్ష్మి, బాదావత్ నీలిమ, ధరావత్ పద్మ, భానోత్ వినోద, కునుమూడి స్వరూప, భూక్య శిరీష, మునిగే లక్ష్మి తదితరులున్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా నాయకులు సమ్మేట రాజమౌళి పాల్గొన్నారు.

## ఆడపడుచులకు బతుకమ్మ కానుకలు



**మహబూబాబాద్, అక్టోబర్ '4 (మనం న్యూస్):** మహబూబాబాద్ మున్సిపాలిటీ కార్యాలయం వద్ద బుధవారం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణ ఆడ పడుచులకు కానుకగా ఇస్తున్న బతుకమ్మ చీరలను మహబూబాద్ ఎమ్మెల్యే బానోత్ శంకర్ నాయక్ అందజేశారు .తెలంగాణ క్రీడాకారులకు స్పోర్ట్స్ కిట్స్ ను పంపిణీ చేశారు. సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం సాధించుకున్న వాటి నుండి ప్రతి బతుకమ్మ పండుగకు ఆడపడుచులకు బతుకమ్మ చీరలు అందజేసి ఆడపడుచులను గౌరవించుకుంటున్నామని అన్నారు. గత పది సంవత్సరాలుగా ప్రతి సంవత్సరం దసరా పండుగకు చీరలు పంపిణీ చేసి బతుకమ్మను జరుపుకునేందుకు అన్ని రకాల వసతులు కల్పిస్తున్నామని అన్నారు. అందుకు మనమంతా సీఎం కేసీఆర్ వెంట ఉండి ఇంకో పదికాలాలపాటు ఇలాగే బతుకమ్మలు ఆడుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలోమున్సిపల్ చైర్మన్ డా.పాల్వాయి రాంమోహన్ రెడ్డి మున్సిపల్ కమిషనర్ ప్రసన్న రాణి వైస్ చైర్మన్ ఎండి ఫరీద్ డి ఈ ఉపేందర్ , చిట్యాల జనార్ధన్ , గద్దె రవి గోగుల రాజు కర్పూరపు పద్మ దండెబోయిన వెంకన్న విజయమ్మ , మార్నేని రఘు , బోనగిరి గంగాధర్, శివకుమార్ , జన్ను మహేందర్ మెప్మా డీఎంసీ విజయ , మెప్మా ఆర్పీలు, తదితరులు పాల్గొన్నారు.

## పలు అభివృద్ధి కార్యక్రమాలలో పాల్గొన్న మంత్రి ఎర్రబెల్లి



**తొర్రూరు, అక్టోబర్ 4 (మనం న్యూస్ ):** మండలం గుర్తూరు లో పలు అభివృద్ధి పనులకు రాష్ట్ర పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి గ్రామీణ మంచినీటి సరఫరా శాఖల మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు శంకుస్థాపనలు చేసి, మహిళలకు బతుకమ్మ చీరలు పంపిణీ చేశారు. గుర్తూరు లో ఆకేరు వాగుపై చెక్ డాం నిర్మాణానికి , గుర్తూరు - ఎర్రబెల్లి గూడెం రోడ్డులో బ్రిడ్జి పనులకు , గ్రామంలో గౌడ కమ్యూనిటీ హాల్ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. అనంతరం గ్రామ మహిళలకు బతుకమ్మ చీరలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ సీఎం కేసీఆర్ ది రైతు సంక్షేమ ప్రభుత్వమని, గతంలో ఏ ప్రభుత్వం చేయని విధంగా రైతుల కోసం అనేక కార్యక్రమాలు చేపట్టి అమలు చేస్తున్నామని అన్రాఉ. సమృద్ధిగా సాగునీరు అందజేశామని, వాగులు వంకలపై చెక్ డ్యాములు కట్టి నీటిని వృధాగా పోకుండా ఆపి భూగర్భ జలాలను పెంచామన్నారు. తాగునీటి సమస్యలు చేర్చి పరిశుద్ధమైన ఆరోగ్యకరమైన శుద్ధిచేసిన మంచి నీటిని ఇంటింటికి నల్లాల ద్వారా సరఫరా చేస్తున్నామన్నారు. రైతు బంధు, రైతు బీమా, మిషన్ కాకతీయ, రుణమాఫీ, రైతు వేదికలు, రైతు కల్లాలు, సాగునీటి ప్రాజెక్టుల నిర్మాణం, ప్రతి ఎకరాకు సాగునీరు, మిషన్ భగీరథ, సిసి రోడ్లు, మురుగు నీటి కాలువలు, తారు రోడ్లు, అంతర్గత రోడ్లు, అనేక అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు అమలు చేశారు. ఒక్క గుర్తూరు గ్రామానికి 72 కోట్లతో పలు అభివృద్ధి పనులను అమలు చేస్తున్నామని అన్నారు. గ్రామాన్ని దత్తత తీసుకొని అభివృద్ధిలో అగ్రగామిగా తీర్చిదిద్దానన్నారు. ఇకనుంచి గుర్తూరు కూడా నా ఊరే గుర్తూరు లోనే నా ఓటర్ కార్డ్ ను తీసుకుంటానుప్రజలు ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధిని గుర్తించాలన్నారు. అభివృద్ధికి తోడ్పడాలని కోరారు. తొలుత ప్రజలు మంత్రికి బతుకమ్మలతో డప్పు వాయిద్యాలతో సంప్రదాయబద్ధంగా ఘనంగా స్వాగతం పలికారు. యువకులు బైక్ ర్యాలీ తీశారు. బైక్ ర్యాలీలో మంత్రి స్వయంగా ద్విచక్ర వాహనాన్ని నడుపుతూ ప్రజలని ఉత్తేజపరిచారు.

## సాదాసీదాగా మండల సర్వసభ్య సమావేశం

- గత పనులపై సమీక్ష
- సమన్వయంతో పనిచేస్తేనే అభివృద్ధి సాధ్యం
- ఎంపీపీ ఈదురు రాజేశ్వరి



**పెద్దవంగర,అక్టోబర్ 4(మనం న్యూస్):** వాడి వేడిగా ఉంటుందనుకున్న మండల సర్వసభ్య సమావేశం సాదాసీదాగా జరిగింది, బుధవారం రోజున మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ ఈదురు రాజేశ్వరి అధ్యక్షతన జరిగిన సర్వసభ్య సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ గత సమావేశంలో చర్చించినటువంటి పనులపై ఎంతవరకు పురోగతి సాధించామనే విషయంపై సమీక్షించగా, ప్రతి ఒక్కరు సమన్వయంతో పని చేస్తేనే అభివృద్ధి జరుగుతుందని సూచించారు, అనంతరం రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన తెలంగాణ గ్రామీణ క్రీడా ప్రాంగణంలో యువతీ యువకులకు క్రీడలు నిర్వహించుటకు కెసిఆర్ స్పోర్ట్స్ కిట్స్ లను జెడ్పిటిసి శ్రీరామ్ జ్యోతిర్మయితో కలిసి ఎంపీపీ ఈదురు రాజేశ్వరి సర్పంచులకు, ఎంపీటీసీలకు అందజేశారు, ఈ స్పోర్ట్స్ కిట్స్ లో క్రికెట్, వాలీబాల్, స్కిప్పింగ్, టెన్నికాయిడ్ మొదలైన వివిధ రకాల ఆట వస్తువులు ఉన్నాయని తెలిపారు, ఈ కార్యక్రమంలో మండల స్పెషల్ ఆఫీసర్ శ్రీ సయ్యద్ కుర్షిద్, ఎంపీడీవో వేణుగోపాల్ రెడ్డి, ఎంపీఓ సత్యనారాయణ, సర్పంచులు, ఎంపీటీసీలు, పంచాయతీ కార్యదర్శులు, టెక్నికల్ అసిస్టెంట్లు, ఫీల్ అసిస్టెంట్లు తదితరులు పాల్గొన్నారు.

## టిఆర్ఎస్ తోనే గ్రామాల అభివృద్ధి

### ఎమ్మెల్యే బానోత్ శంకర్ నాయక్

### గిరిజనులకు ఆరాధ్య దైవం కేసీఆర్ : ఎంపీ మాలోత్ కవిత

**మహబూబాబాద్, అక్టోబర్ 4 (మనం న్యూస్):** టిఆర్ఎస్ ప్రభుత్వం తోనే గ్రామాల అభివృద్ధి జరుగుతున్నాయని సీఎం కేసీఆర్ గిరిజనుల పాలిట ఆరాధ్య దైవం అని ఎంపీ మాలోత్ కవిత ఎమ్మెల్యే, భాను శంకర్ నాయక్ లు తెలిపారు. బుధవారం మహబూబాబాద్ మండలం సికింద్రాబాద్ తండా లో నూతన బ్రాంచ్ పోస్టాఫీస్ ను ప్రారంభించారుఅనంతరం 20.00 లక్షల రూపాయలతో సికింద్రాబాద్ తండా గ్రామ పంచాయతీ నూతన భవన నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. తెలంగాణ రాష్ట్రం సాధించుకున్న తర్వాత తండాలను గ్రామపంచాయతీలుగా అభివృద్ధి చేసి గిరిజనులకు అన్ని విధాలుగా అండదండలు ఇస్తున్నారని అందుకు సీఎం కేసీఆర్కు రుణపడి ఉండాలని అన్నారు. రాబోయే ఎన్నికల్లో మరోసారి సీఎం కేసీఆర్నే గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలోజెడ్పిటిసి లునవత్ ప్రియాంక,స్థానిక సర్పంచ్ కోడూరు రంగ నాయకమ్మ, టిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు ఏ ఎస్ ఎన్ రెడ్డిసర్పంచ్ లు, ఎంపిటిసిలు, మండల గ్రామ భారాస నాయకులు తదితరులు ఉన్నారు.



## వికలాంగుల హక్కుల జాతీయ వేదిక ఆధ్వర్యంలో తహశీల్దార్ కార్యాలయం ముట్టడి



**కురవి, అక్టోబర్ 04 (మనం న్యూస్):** స్థానిక కురవి మండల కేంద్రంలో కురవి మండల ఎమ్మార్వో ఆఫీస్ వికలాంగుల హక్కుల జాతీయ వేదిక కురవి మండల కమిటీ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. రడం గౌరమ్మ అధ్యక్షతన జరిగిన సభలో వికలాంగుల హక్కుల జాతీయ వేదిక జిల్లా ప్రధాన కార్యదర్శి సయ్యద్ కాజా మాట్లాడుతూ వికలాంగులకు ఐదు శాతం డబల్ బెడ్ రూమ్ ఇళ్లు , కొత్త రేషన్ కార్డ్ ,అంతోదయ కార్డులు, అర్హులైన వికలాంగులకు ఇవ్వాలని కోరారు. అనంతరం తహశీల్దార్‌కు వినతి పత్రం అందచేశారు. ఈ కార్యక్రమంలో వికలాంగుల హక్కుల జాతీయ వేదిక నాయకులుబైరి వీరన్న, కర్నాటి మల్లికార్జు,రచ్చ ఉప్పలయ్య, ఇర్రి యాకయ్య, తోట శీను, దూస వీరభద్రం, సిహెచ్ పద్మ, జి రామకృష్ణ, బి ఐలయ్య, బి రవి, గాండ్ల భద్రయ్య, రాడం సారయ్య, ఉప్పలయ్య, డి లెనిన్, తదితరులు పాల్గొన్నారు.



# కాంగ్రెస్ 6 గ్యారంటీలను ప్రజల వద్దకు తీసుకెళ్తాం

## అర్బన్ కాంగ్రెస్ అధ్యక్షులు ఘనపురం అంజయ్య

**మహబూబాబాద్, అక్టోబర్ 4 (మనం న్యూస్):** కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చేందుకు సిద్ధంగా ఉందని అర్బన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఘనపురం అంజయ్య అన్నారు. బుధవారం మహబూబా బాద్ పట్టణంలోని అర్బన్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో పార్టీ అర్బన్ సహాయ కార్యదర్శులు ఉపాధ్యక్షులను ఎన్నుకున్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే టిఆర్ఎస్ కంటే 100 రెట్లు కంటే ఎక్కువ అభివృద్ధి చేసి పేద మధ్యతరగతి ప్రజలకు అండగా నిలుస్తుందని అన్నారు తెలంగాణ ప్రజలను టిఆర్ఎస్ ప్రభుత్వం బిజెపి ప్రభుత్వం మోసం చేస్తున్నాయని అన్నారు ఇందిరాగాంధీ పరిపాలనలో కార్యక్రమంలో పేదలకు ఇల్లు భూములు పంచారని అన్నారు కాంగ్రెస్ ప్రభుత్వం లో పేదలకు వైద్య సౌకర్యం అందించడంలో ముందుందన్నారు ఆరోగ్యశ్రీ 108 లాంటి ఎన్నో కార్యక్రమాలు చేశారని అన్నారు టిఆర్ఎస్ కుటుంబ పార్టీ అని నమ్మొద్దని హెచ్చరించారు ఆరు గ్యారెంటీలు ప్రజలకు క్యారెట్టుగా ఇచ్చే బాధ్యత రాహుల్ గాంధీ తీసుకున్నారని అన్నారు ఈ కార్యక్రమంలో భానోత్ ప్రసాద్ నాయక్ భూక్య శ్రీను కార్తీక్ గౌడ్ వేల్పుల విష్ణు గుగులోతు రాందాస్ తోట వెంకన్న సురేష్ పిల్లి కృష్ణ చంద్ర యాకయ్య బండి ఉప్పలయ్య లకు నియామక పత్రాలు అందజేసి బాధ్యతలు అప్పగించారు.



# బతుకమ్మ చీరలను పంపిణీ చేసిన మంత్రి ఎర్రబెల్లి

**తొర్రూర్ అక్టోబర్ 4 (మనం న్యూస్):**తొర్రూరు మండలం హరిపిరాల గ్రామంలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేసి, యువతకు క్రీడా వస్తువులు, మహిళలకు బతుకమ్మ చీరలను మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు పంపిణీ చేశారు. ఆ తర్వాత తొర్రూరు పట్టణంలోని ఒక ప్రైవేట్ ఫంక్షన్ హాలులో పట్టణ మహిళలకు బతుకమ్మ చీరలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ....తెలంగాణ వచ్చాక సిఎం కెసిఆర్ ప్రభుత్వం క్రీడా రంగ అభివృద్ధికి పాటు పడుతోందన్నారు. విద్య, ఉద్యోగాల్లో క్రీడాకారులకు 2 శాతం రిజర్వేషన్ కల్పిస్తూ 2018 మే 14న ప్రభుత్వం ఉత్తర్వులు జారీచేసిందన్నారు. ప్రతి గ్రామంలో క్రీడా ప్రాంగణాలను ఏర్పాటు చేశామన్నారు. ఈ కార్యక్రమాల్లో సంబంధిత అధికారులు స్థానిక ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# వీడియో జర్నలిస్ట్ కావలెను : డిపిఆర్ఓ

**ఖమ్మం, అక్టోబర్ 4(మనం న్యూస్):** జిల్లా పౌరసంబంధాల అధికారి, ఖమ్మం కార్యాలయంలో పబ్లిసిటీ అసిస్టెంట్ (వీడియో కెమెరామెన్) పోస్టులో 31 మార్చి, 2024 వరకు పనిచేయడానికి ఔట్ సోర్సింగ్ పద్ధతిన నియామకానికి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ ఒక ప్రకటనలో తెలిపారు. అభ్యర్థి ఆంధ్రప్రదేశ్/తెలంగాణ రాష్ట్ర సాంకేతిక విద్య, శిక్షణ బోర్డు ద్వారా సినిమాటోగ్రఫీ లో డిప్లొమా లేదా తత్సమాన ఆమోదిత అర్హతలు కలిగి ఉండాలని ఆయన అన్నారు. అభ్యర్థికి నెలకు రూ. 27,130 ల వేతనం చెల్లించబడుతుందని ఆయన తెలిపారు. ఆసక్తి గల అభ్యర్థులు నేరుగా నూతన కలెక్టరేట్ లోని జిల్లా పౌరసంబంధాల అధికారి, ఖమ్మం కార్యాలయంలో గాని లేదా జిల్లా వెబ్ సైట్ ద్వారా ఆన్లైన్ లో గాని దరఖాస్తు ఈ నెల 6 వ తేదీ సాయంత్రం 5.00 గంటల లోగా చేయాలని కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# దేశ రక్షణకు పంపిస్తున్న తల్లిదండ్రులకు వందనం

## –దేశాన్ని కాపాడడం వల్లే ప్రశాంతంగా ఉంటున్నాం
## – కల్నల్ శ్రీనివాసరావు, డీఎస్పీ సత్యనారాయణ

**కురవి, అక్టోబర్ 04 (మనం న్యూస్):** దేశ రక్షణ కోసం సగర్వంగా పనిచేయడమే లక్ష్యంగా యువతను ప్రోత్సహిస్తున్న తల్లిదండ్రులకు పాదాభివందనం అంటూ , దేశ రక్షణ కోసం యువత ముందుండాలని కల్నల్ శ్రీనివాసరావు, మహబూబాబాద్ డిఎస్పి సత్యనారాయణ లు అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని ప్రాథమిక ఉన్నత పాఠశాలలో ది సోల్జర్ డిఫెన్స్ ఇనిస్ట్యూట్ ద్వారా ఆర్మీకి సెలెక్ట్ అయిన 20 మంది యువతను, వారి తల్లిదండ్రులను ఘనంగా సత్కరించారు. డిఫెన్స్ ఇనిస్టిట్యూట్‌జూ ద్వార యువతకు ట్రైనింగ్ ఇవ్వడం కోసం అహర్నిశలు శ్రమిస్తున్న కర్ణం సింధు వర్మ, నిఖిల్ వర్మ లను అభినందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ , దేశం కోసం పోరాటం చాలా గర్వకారణమని, దేశ రక్షణ కోసం ప్రతి గ్రామం నుండి యువత అధిక సంఖ్యలో ముందుకు రావాలని వారు పిలుపునిచ్చారు. దేశ సరిహద్దుల్లో సైనికులు వారి ప్రాణాలకు తెగించి అహర్నిశలు శ్రమించడం వల్లే దేశంలో ని ప్రజలు సురక్షితంగా ఉన్నారని సైనికుల రక్షణే లేకుంటే మన దేశ పరిస్థితి ఎలా ఉండేదో ప్రతి ఒక్కరూ ఆలోచించాలని గుర్తు చేశారు. క్రీడలకు ప్రసిద్ధిగాంచిన కురవి



మండలంలో అనేకమంది యువత దేశ రక్షణ కోసం ముందుకు రావడం ఎంతో గర్వకారణం అని వారు కొనియాడారు. ది సెల్ఫ్ డిఫెన్స్ ఇనిస్ట్యూట్ ఏర్పాటు చేయడం ప్రజల నుండి ఏదో ఆశించి కాదని, దేశ రక్షనే ధ్యేయంగా మంచి ఆశయంతో ఏర్పాటు చేయడం జరిగిందని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కురవి సిఐ రమేష్, ఎస్సై గోపి, రవి ,స్వామి, ఎంపిటిసి చిన్నం భాస్కర్, వార్డు సభ్యులు నూతక్కి నరసింహారావు, పి.డి జ్యోతి, ఆర్ . శ్రీనివాస్, జర్నలిస్ట్ యూనియన్ జిల్లా అధ్యక్షుడు చిత్తనూరి శ్రీనివాస్ , గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# గృహలక్ష్మి మంజూరు పత్రాలు పంపిణీ

## సొంతింటి కల సాకారం : మంత్రి పువ్వాడ

**ఖమ్మం, అక్టోబర్ 4(మనం బ్యూరో):** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పేదల సొంత ఇంటి కల నెరవేర్చేందుకు ప్రవేశపెట్టిన గృహలక్ష్మి పథకం ద్వారా మంజూరైన ఉత్తర్వుల పత్రాలు బుధవారం ఖమ్మం భక్త రామదాస్ కళాక్షేత్రం నందు రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ లబ్దిదారులకు స్వయంగా పంపిణి చేశారు. ఈ సందర్భంగా డివిజన్ నెం. 2 నుండి 35 వరకు చెందిన 496 మంది లబ్ధిదారులకు మంత్రి మంజూరు ఉత్తర్వులు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పేదవాని స్వంత ఇంటి కలను రాష్ట్ర ప్రభుత్వం సాకారమయ్యే దిశగా అన్ని చర్యలు చేపట్టిందన్నారు. ఖమ్మం నియోజకవర్గంలో 2 వేల 5 వందలకు పైగా డబుల్ బెడ్ రూమ్ ల నిర్మాణం చేపట్టి పేదవారికి అందజేసినట్లు, 4 వేల మందికి గృహలక్ష్మి పథకం క్రింద స్వంత జాగా ఉన్న పేదవారికి ఇంటి నిర్మాణానికి రూ. 3 లక్షలు అందజేస్తున్నట్లు, 5 వేల మందికి జీవో 58 ద్వారా ప్రభుత్వ స్థలాల్లో నివాసమున్న వారికి పట్టాలిచ్చి, క్రమబద్ధీకరణ చేసినట్లు ఆయన అన్నారు. గృహలక్ష్మి



పథకం క్రింద బేస్ మెంట్ వరకు రూ. లక్ష, స్లాబ్ లెవల్ వరకు పూర్తికి ఒక లక్ష, నిర్మాణం పూర్తయిన తర్వాత ఒక లక్ష, మొత్తం 3 లక్షల రూపాయలు ప్రభుత్వం అందిస్తుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో నగర మేయర్ పునుకొల్లు నీరజ, డిసిసిబి చైర్మన్ కూరాకుల నాగభూషణం, సుడా చైర్మన్ బచ్చు విజయ్ కుమార్, కార్పొరేటర్లు, ఖమ్మం మునిసిపల్ కార్పొరేషన్ డిప్యూటీ కమిషనర్ మల్లీశ్వరి, ఖమ్మం అర్బన్ తహసీల్దార్ సిహెచ్. స్వామి, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# బూత్ కమిటీలు కీలకం

## మణుగూరు మండల పట్టణ బూత్ ఎలక్షన్ కమిటీ సమావేశం
## పాల్గొన్న డాక్టర్ చందా సంతోష్ కుమార్

**మణుగూరు, అక్టోబర్ 4 (మనం న్యూస్) :** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు మండల అధ్యక్షులు పీరినాకి నవీన్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలోముఖ్య అతిధిగా ఎల్ డి ఎం కోఆర్డినేటర్ మోతుకూరి ధర్మారావు, డీసీసీబీ డైరెక్టర్ తుళ్లూరి బ్రహ్మయ్య, టీపీసీసీ సభ్యులు డా. చందా సంతోష్ కుమార్ పాల్గొని వారు మాట్లాడారు. సార్వత్రిక ఎన్నికల సమయం ఆసన్నం కాబోతుందని, కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడానికి నియోజకవర్గ స్థాయి, మండల స్థాయి, బూత్ స్థాయి ఎలక్షన్ కమిటీలు చాలా కీలకమని అన్నారు. కమిటీలు పటిష్టంగా ఉన్నప్పుడే పినపాక నియోజకవర్గం లో కాంగ్రెస్ పార్టీ గెలవడానికి అవకాశం ఉంటుందని అన్నారు. అనంతరం ధర్మ రావు మాట్లాడుతూ రాష్ట్రం అంతా కాంగ్రెస్ పార్టీ వైపే చూస్తుందని, రాబోయే ఎన్నికలలో కచ్చితంగా పార్టీ అధికారంలోకి వస్తుందని దీనికోసం బూత్ స్థాయి నుంచి నియోజకవర్గ స్థాయి వరకు ప్రతి ఒక్కరు సైనికుడిలా పనిచేయాలని కోరారు. అదేవిధంగా వచ్చే 6 వ తారీఖున మళ్లీ నియోజకవర్గంలోని ముఖ్య నాయకులతో సమావేశం ఉంటుందని ఆరోజు ముఖ్య అతిథులుగా రాష్ట్ర ఎల్



డి ఎం కోఆర్డినేటర్ డాక్టర్ అనిల్, భద్రాద్రి జిల్లా అధ్యక్షులు పోడెం వీరయ్య విచ్చేయుచున్నారని, నియోజకవర్గంలోని ముఖ్య నాయకులు, అన్ని మండలాల అధ్యక్షులు,సీనియర్ నాయకులు, అనుబంధ సంఘాలు, కార్యకర్తలు హాజరువ్వాలని కోరినారు. ఈ కార్యక్రమంలో ఓబీసీ జిల్లా అధ్యక్షులు అల్లాడి నరసింహరావు, నియోజకవర్గ కోఆర్డినేటర్ కాటి బోయిన నాగేశ్వరరావు, నియోజకవర్గ వర్కింగ్ ప్రెసిడెంట్ బీరం సుధాకర్ రెడ్డి, వైస్ ఎంపీపీ కేవీ రావు, ఐఎన్టీయూసీ నాయకులు వెలగపల్లి జాన్ , పగిడేరు సర్పంచ్ తాటి సావిత్రి తదితరులు పాల్గొన్నారు.

# బతుకమ్మ చీరల పంపిణీ

**–2017 నుండి ఇప్పటి వరకు 5.81 కోట్ల చీరల పంపిణీ**
**–రాష్ట్ర రవాణా శాఖా మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్**

**ఖమ్మం, అక్టోబర్ 4(మనం బ్యూరో):** ప్రతి సంవత్సరం బతుకమ్మ కానుకగా రాష్ట్ర ప్రభుత్వం బతుకమ్మ చీరల పంపిణీ చేస్తోందని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ పేర్కొన్నారు. ఖమ్మం కార్పొరేషన్ లోని 27వ డివిజన్ ప్రకాష్ నగర్ సెయింట్ జోసెఫ్ పాఠశాల, 22వ డివిజన్ చర్చ్ కాంపౌండ్ కమ్యూనిటీ హాల్, ఎన్ఎస్పీ క్యాంప్ లోని డిపిఆర్సీ భవన సమావేశ హాల్ నందు బుధవారం మహిళలకు మంత్రి పువ్వాడ చీరలను పంపిణి చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, బతుకమ్మ పండుగ సందర్భంగా జిల్లా వ్యాప్తంగా 4.27లక్షల చీరలను అన్ని మండల, గ్రామాల్లో ఏర్పాటు చేసిన కేంద్రాలలో పంపిణి చేస్తున్నారని, ఖమ్మం జిల్లా కేంద్రంలోని సెయింట్ జోసెఫ్ పాఠశాలలో బతుకమ్మ చీరల పంపిణీ కార్యక్రమాన్ని లాంఛనంగా ప్రారంభించినట్లు తెలిపారు. ప్రభుత్వం అన్ని కులాల పండుగలకు తోఫాలతో పాటు బతుకమ్మ చీరలను పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన నుండి రాష్ట్రం అభివృద్ధి, సంక్షేమంతో పాటు అన్ని రంగాల్లో ప్రగతి సాధిస్తు ముందుకు సాగుతోందని తెలిపారు. 250 డిజైన్లతో రాష్ట్ర వ్యాప్తంగా 1.02 కోట్ల చీరలు రూ. 354 కోట్లతో చేనేత కార్మికులకు పని కల్పిస్తూ ఆయా సంఘాల ఆధ్వర్యంలో చీరల తయారీ చేసి పంపిణి చేస్తున్నారని అన్నారు. జరీతో పాటు వివిధ రంగుల కాంబినేషన్తో 250 డిజైన్లలో ఆకర్షణీయంగా చీరలను తయారు చేయించారని 2017 నుంచి 2022 వరకు 5.81 కోట్ల చీరలను ఆడబిడ్డలకు అందించారన్నారు. విశ్వవ్యాప్తంగా తెలంగాణ రాష్ట్ర ఆత్మగౌరవానికి బతుకమ్మ పండుగ వేడుకలు ప్రతీకగా నిలిచాయని ఆయన అన్నారు. మహిళలు ఎంతో ఉత్సాహంగా జరుపుకునే ఈ పండుగకు ఆడబిడ్డలందరూ కొత్త చీరలు ధరించాలనే ఉద్దేశంతో గడచిన 10 ఏళ్లగా ప్రభుత్వం బతుకమ్మ చీరల పంపిణీ పథకాన్ని కొనసాగిస్తున్నారని అవన్నీ తానే స్వయంగా ప్రతి ఏడాది పంపిణి చేయడం అదృష్టంగా భావిస్తున్నానని తెలిపారు. ఈ కార్యక్రమంలో జడ్పి చైర్మన్ లింగాల కమలరాజ్, నగర మేయర్ పునుకొల్లు నీరజ, సుడా చైర్మన్ బచ్చు విజయ్ కుమార్, మున్సిపల్ కమిషనర్ ఆదర్శ్ సురభీ, కార్పొరేటర్ లు కర్నాటి కృష్ణ, కమర్తపు మురళీ, గజ్జెల లక్ష్మీ, సరస్వతి రవి నాయక్, పగడాల శ్రీవిద్య నాగరాజు, శీలంశెట్టి రమా వీరభద్రం, గోళ్ళ చంద్రకళ, దొడ్డా నగేష్, డిఆర్డీఓ విద్యాచందన, ఖమ్మం మునిసిపల్ డిప్యూటీ కమీషనర్ మల్లీశ్వరి, ఖమ్మం అర్బన్ తహశీల్దార్ స్వామి, మున్సిపల్ అధికారులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.





## వైరా మార్కెట్ కమిటీ అధ్యక్షులుగా 'పసుపులేటి' ప్రమాణ స్వీకారం

**-- హాజరైన ఎమ్మెల్యే రాములు నాయక్, ఎమ్మెల్సీ తాతా మధు**

**వైరా, అక్టోబర్ 4(మనం న్యూస్) :** వైరా మార్కెట్ కమిటీ చైర్మన్‌గా మండల పరిధిలోని గొల్లపూడి గ్రామానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకుడు పసుపులేటి మోహన్‌రావు బుధవారం ప్రమాణ స్వీకారం చేశారు. వైరా లోని వ్యవసాయ మార్కెట్ యార్డు ఆవరణంలో బుధవారం నూతన పాలకవర్గ ప్రమాణ స్వీకార మహోత్సవాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వైరా ఎమ్మెల్యే లావుడియా రాములు నాయక్, ఎమ్మెల్సీ తాత మసూదన్ రావు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. వారి సమక్షంలో వైరా మార్కెట్ కమిటీ చైర్మన్గా పసుపులేటి మోహన్‌రావు, వైస్ చైర్మన్గా ధూపాటి భద్రరాజు తోపాటు పాలకవర్గ సభ్యులు ప్రమాణస్వీకారం చేశారు. వీరితో మార్కెట్ డిఎమ్ఓ హాలిం ప్రమాణస్వీకారం చేయించారు. అనంతరం నూతన చైర్మన్ పసుపులేటి మోహన్‌రావు, వైస్ చైర్మన్ ధూపాటి భద్ర రాజు తోపాటు పాలకవర్గ సభ్యులకు ఎమ్మెల్సీ తాత మధు, ఎమ్మెల్యే లావుడియా రాములు నాయక్, రాష్ట్ర విత్తనాభివృద్ధి సంస్థ చైర్మన్ కొండ బాల కోటేశ్వరరావు, వైరా నియోజకవర్గ బి.ఆర్.ఎస్ అభ్యర్థి భానోత్ మదన్‌లాల్, రైతు సమన్వయ సమితి జిల్లా కోఆర్డినేటర్ నల్లమల వెంకటేశ్వరరావు, వైరా నియోజకవర్గంలోని ప్రజాప్రతినిధులు, బిఆర్ఎస్ నాయకులు శుభాకాంక్షలు తెలిపారు.

# అభివృద్ధి పనులకు మంత్రి శంకుస్థాపన

**1.77 కోట్లతో సిసి రోడ్లు, డ్రెయిన్ల నిర్మాణం : మంత్రి పువ్వాడ**

**ఖమ్మం, అక్టోబర్ 4(మనం బ్యూరో) :** నగరంలోని పలు డివిజన్ లలో రూ. 1.77 కోట్లతో చేపట్టిన వివిధ అభివృద్ధి పనులకు రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ బుధవారం ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు చేశారు. ఈ సందర్భంగా 25వ డివిజన్ రిక్కా బజార్, గాంధీ పార్క్ వద్ద ఎల్ఆర్ఎస్ నిధులు రూ.18లక్షలుతో సిసి రోడ్లు, 22వ డివిజన్ పాకబండ, గణేష్ గుడి వద్ద రూ.12లక్షలతో నిర్మించనున్న సిసి రోడ్ల నిర్మాణ పనులకు శంఖుస్థాపన చేశారు. రూ.20 లక్షల సుడా నిధులతో నిర్మించిన సీసీ రోడ్స్, 23వ డివిజన్ ఎస్పీ ఆఫీస్ రోడ్ వద్ద 15వ ఆర్థిక ప్రణాళిక నిధులు రూ. 37లక్షలతో నిర్మించిన పాకబండ పార్క్ ను ఆయన ప్రారంభించారు. రూ.20 లక్షల ఎల్ఆర్ఎస్ నిధులతో నిర్మించనున్న సిసి రోడ్ల, 34వ డివిజన్ రంగనాయకుల గుట్ట వద్ద ఎస్డీఎఫ్ నిధులు రూ.70 లక్షలతో నిర్మించనున్న సిసి రోడ్లు డ్రెయిన్ల నిర్మాణ పనులకు మంత్రి శంకుస్థాపన చేసి, రూ.20 లక్షల సుడా నిధులతో నిర్మించిన సీసీ రోడ్స్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, అస్థవ్యస్తంగా ఉన్న నగరాన్ని అద్భుతంగా తీర్చిదిద్దామని మంత్రి అన్నారు. ఖమ్మం నగరాభివృద్ధిలో భాగంగా అన్ని ప్రాంతాల్లో అద్భుతమైన పార్కుల నిర్మాణం కోసం ప్రత్యేక కృషి చేసిన మున్సిపల్ కమిషనర్ ఆదర్శ్ సురభి మ్యాన్ ఆఫ్ డి పారక్స్ గా మంచి పేరు సాధించారని అన్నారు. హైద్రాబాద్ తరువాత ఉన్న వరంగల్, కరీంనగర్ మున్సిపాలిటీ లను పక్కకు నెట్టి హైద్రాబాద్ తరువాత రెండవ స్థానం ఖమ్మం మున్సిపాలిటీ అద్భుత ప్రగతితో సాధించిందన్నారు. రానున్న రోజుల్లో ఖమ్మం ను రాష్ట్రానికే రోల్ మోడల్ గా నిలిపేందుకు నా బాధ్యతగా పని చేస్తానని మంత్రి అన్నారు. ఈ కార్యక్రమాల్లో నగర మేయర్ పునుకొల్లు నీరజ, సుడా చైర్మన్ బచ్చు విజయ్ కుమార్, ఖమ్మం మున్సిపల్ కమిషనర్ ఆదర్శ్ సురభి, ఇఇ కృష్ణ లాల్, కార్పొరేటర్ లు కర్నాటి కృష్ణ, గోళ్ళ చంద్రకళ వెంకట్, మక్బూల్, పల్లా రోజ్ లీన, రుద్రగాని శ్రీదేవి, తోట ఉమా వీరభద్రం, అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## స్పోర్ట్స్ కిట్లు, బతుకమ్మ చీరలు పంపిణీ చేసిన ఎమ్మెల్యే మెచ్చా

**అన్నపురెడ్డిపల్లి, అక్టోబర్ 4(మనం న్యూస్) :** అన్నపురెడ్డిపల్లి ఎంపీడీవో కార్యాలయం వద్ద తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం బతుకమ్మ పండుగ సందర్భంగా ఇస్తున్న బతుకమ్మ చీరలను, అలాగే స్పోర్ట్స్ కిట్స్ నీ ఎంఎల్ఏ మెచ్చా నాగేశ్వరరావు బుధవారం పంపిణీ చేశారు. ఏజెన్సీలోని గ్రామీణ ప్రాంతాల్లో క్రీడాకారులను ప్రోత్సహించేందుకు రాష్ట్ర ప్రభుత్వం అన్ని గ్రామాల్లోనూ క్రీడా పాంగణాలను ఏర్పాటు చేసి కిట్లు కూడా ఇస్తోందన్నారు. గ్రామీణ క్రీడాకారుల్లో దాగి ఉన్న ప్రతిభను వెలికితీసేందుకు ఈ క్రీడాప్రాంగణాలు, కిట్లు ఎంతగానో దోహదపడతాయని అన్నారు. తెలంగాణ సంస్కృతిని ప్రతిబింబించే బతుకమ్మ పండుగను ప్రతి ఒక్క ఆడబిడ్డ సంబురంగా జరుపుకునేందుకు రాష్ట్ర ప్రభుత్వమే చీరల పంపిణిని చేపట్టిందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో అన్నపూర్ణ, ఎమ్మార్వో జగదీశ్వర్ ప్రసాద్,జడ్పిటిసి భారత్ లావణ్య, మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు బోయినపల్లి సుధాకర్, మండల ఉపాధ్యక్షుడు కొత్తూరు వెంకటేశ్వరరావు వైస్ ఎంపీపీ, మామిడిపల్లి రామారావు ఎంపీటీసీ లు, మండల నాయకులు, సర్పంచ్ లు, ఉప సర్పంచ్ లు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.





## 6న సిపిఐ భద్రాచలం పట్టణ విస్తృత స్థాయి సమావేశాన్ని జయప్రదం చేయండి..



**భద్రాచలం ,అక్టోబర్ 4 (మనం న్యూస్):** భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) అదే విధంగా ఏఐటియుసి, ఏఐఎస్ఎఫ్, ఏఐవైఎఫ్, మహిళా సమాఖ్య ,డి హెచ్ పి ఎస్ .భద్రాచలం పట్టణ నాయకుల ు,కార్యకర్తల సభ్యుల విస్తృతస్థాయి సమావేశం శుక్రవారం నాడు 6న ఉదయం 10 గంటలకు పార్టీ కార్యాలయం వద్ద జరుగుతుంది అని పట్టణ కార్యదర్శి సునీల్ కుమార్ తెలిపారు. ఈ సమావేశంలో సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రావులపల్లి రాంప్రసాద్ పాల్గొని ప్రసంగిస్తారు..అతి ముఖ్యమైన సమావేశం కావున పార్టీ కార్యకర్తలు నాయకులు ప్రజాసంఘాల బాధ్యులు. కాలనీల శాఖ కార్యదర్శిలు.సీనియర్ నాయకులు .తప్పనిసరిగా హాజరు కాగలరు అని కోరారు.

## పార్టీకి జీవం పోసిన వారికి గుర్తింపు లేదు...

**(మొదటి పేజీ తరువాయి)**

చాలా ప్రభావితం చేస్తుంది. కాంగ్రెస్, బిఆర్ఎస్ పార్టీల కార్యక్రమాలు సోషల్ మీడియా ఇన్చార్జులు ద్వారానే తెలుస్తుంది. కొన్ని సంవత్సరాలుగా పార్టీ కోసం పనిచేస్తున్న వారిని పక్కనపెట్టి ఆంగు ఆర్భాటాలతో ఉన్నవారిని పార్టీలో చేరదీయం, వారిని నాయకులుగా ప్రచారం చేసుకోవడంతో సీనియర్లు కొంత అసహనం వ్యక్తం చేస్తున్నారు. పట్టుమని 30 సంవత్సరాలు లేని యువకులు పార్టీ కోసం పని చేస్తూ ఉంటే, ఇంత అనుభవం ఉన్న మాలాంటి సీనియర్ లను ఎమ్మెల్యే అభ్యర్థులు పట్టించుకోకపోవడం పట్ల సీనియర్ అసహనం వ్యక్తం చేస్తున్నారు....

**దూసుకుపోతున్న సోషల్ మీడియా ఇన్చార్జీలు**

భద్రాచలం నియోజవర్గం కాంగ్రెస్, బిఆర్ఎస్ పార్టీ సోషల్ మీడియా ఇన్చార్జులు ,నాయకుల కంటే ఎక్కువగానే తమ పార్టీ పథకాలు, సంక్షేమ గురించి ప్రచారం చేస్తూ దూసుకుపోతున్నారు. ఫేస్బుక్ ,ట్విట్టర్ ,వాట్సప్ ఇలాంటి సోషల్ మీడియాలో తమ పార్టీ చేపట్టే కార్యక్రమాలను ప్రజలకు తెలియజేస్తూ తమ పార్టీ ప్రజల పక్షాన ఉందంటూ ప్రచారం చేస్తున్నారు. ఈ సోషల్ మీడియాలో బిఆర్ఎస్ పార్టీ నుంచి తరుణ్ ,నాగేశ్వరరావు, కాంగ్రెస్ నుంచి దేవా,సర్లే వెంకట్ ముందు వరుసలో ఉన్నారు.

**కమ్యూనిస్టుల్లో ఈ వ్యత్యాసం లేదు....**

ఎన్నికలు సమయంలో, పార్టీ మీటింగులు, భారీ సభలు ఐన కమ్యూనిస్టులు విద్యార్థి సంఘాల నాయకులు నుంచి రాష్ట్రస్థాయి కార్యదర్శి వరకు సీనియర్ నాయకులకు ఎంతో ప్రాముఖ్యత ఇస్తారు. వయస్సు రీత్యా తిరగలేకపోయిన వారికి పార్టీలో ఉన్నత స్థానం ఎప్పుడూ ఉంటుంది. మిగతా పార్టీల్లో అలా లేదు. అనుభవం ఉన్నా వయస్సు, ఆర్థిక పరిస్థితి దృష్ట్యా ఆయా పార్టీలలో సీనియర్లకు గుర్తింపు లభించడం లేదు. ఎమ్మెల్యే అభ్యర్థులుగా ఉన్నవారు గుర్తుంచుకోవాల్సింది విషయం ఇప్పటికి భద్రాచలం పట్టణంలో తోపాటు చాలా మండలాల్లో సీనియర్ నాయకుల పేర్లుతో కాలనీలు, ఊర్లో కూడా ఉన్నాయి. అంటే ఇప్పటి ఆయా ప్రజల మనసులో పార్టీలు ఉన్నాయని గమనించాలి. ఇప్పటికైనా ఎమ్మెల్యే అభ్యర్థులు ప్రతి ఒక్కరిని కలుపుకొని పోతే విజయం తథ్యమని ప్రజలు భావిస్తున్నారు.

# ఆశ వర్కర్లపై ప్రభుత్వానికి చిన్నచూపు సరికాదు

### ...ఆశా వర్కర్ లు బిక్షటన చేస్తూ నిరసన

**ఆళ్ళపల్లి అక్టోబర్ 4 (మనం న్యూస్):** ఆశా వర్కర్ల తమ న్యాయపరమైన డిమాండ్లను పరిష్కరించాలని సమ్మె చేపట్టి 10వ రోజుకు చేరిన సందర్భంగా బుధవారం మండల కేంద్రంలో వీధి వీధి తిరుగుతూ బిక్షాటన చేస్తూ వారి నిరసన ర్యాలీ చేపట్టారు. ఈ సందర్భంగా ఆశాల సంఘం మండల అధ్యక్షురాలు సడియం సుగుణ మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం ఆశా వర్కర్లు ఎండనక, వానక, రాత్రి పగలు తేడా లేకుండా నిత్యం శ్రమిస్తూ గ్రామాలలో తిరుగుతూ



ప్రజా శ్రేయస్సుకే శ్రమిస్తుంటే ప్రభుత్వం అవేవీ తమకు పట్టనట్లుగా మాపై చిన్న చూపు చూడడం సరికాదని మా శ్రమకు తగిన వేతనాలు ఇవ్వట్లేదని ఆవేదన వ్యక్తం చేశారు. గత పది రోజులుగా మా ఆశా సంఘలు రాష్ట్ర వ్యాప్తంగా నిరవధిక సమ్మె చేపడుతున్న ప్రభుత్వం స్పందించక పోవడం చాలా దారుణమన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి మా న్యాయమైన డిమాండ్లను పరిష్కరించకుంటే సమ్మెను విరమించేది లేదని తేల్చి చెప్పారు. ఈ కార్యక్రమంలో కావేరి, క్రిష్ణ కుమారి,దేవ కుమారి,చంద్రకళ,రేవతి, సునీత, సావిత్రి, విజయ లక్ష్మి,ఈశ్వరి, లక్ష్మీ కాంతా,సుశీల,పద్మ,చుక్కమ్మ,సీత,రమణ,బుచ్చమ్మ, బట్టు సావిత్రి,తదితరులు పాల్గొన్నారు

# అడవిరామవరంలో వన్యప్రాణుల పై అవగాహన సదస్సు

**ఆళ్లపల్లి, అక్టోబర్ 4 (మనం న్యూస్):** అటవీ శాఖ అక్టోబర్ 2 నుండి 7 తారీఖు వరకు నిర్వహిస్తున్న వన్యప్రాణుల సంరక్షణ వారోత్సవాల్లో భాగంగా బుధవారం రేంజర్ దీపిక ఆధ్వర్యంలో అడివి రామవరం గ్రామ పరిసర ప్రాంతాల్లోని అటవీ ప్రాంతంలో తనిఖీలు నిర్వహించారు. గ్రామస్తులతో వన్యప్రాణుల సంరక్షణ పై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అడవులను సంరక్షించుకోవడం ప్రతి ఒక్కరి లక్ష్యమని



అడవులు లేకపోతే వర్ష ప్రభావం తగ్గిపోతుందని అన్నారు. వన్యప్రాణులను వేటాడడం నేరమని, వన్యప్రాణులకు ఎలాంటి హాని తలపెట్టరాదని, ఉచ్చులు వేయడం, కరెంటు పెట్టడం వంటి వి చేయడం చట్టరీత్యా నేరమని ఎవరైనా వన్యప్రాణులకు అని తలపెట్టిన చెట్లను నరికిన వారిపై కఠినమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో అటవీ శాఖ సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.

# చేప పిల్లలను ఆయకట్టు రైతులు సద్వినియోగం చేసుకోవాలి

### ... ఉచిత చేప పిల్లల పంపిణి

**ఆళ్లపల్లి అక్టోబర్ 4 (మనం న్యూస్):** తెలంగాణ ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా వంద శాతం రాయితీపై అందిస్తున్న చేప పిల్లలను బుధవారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మత్స్యశాఖ అధికారి బి వీరన్న , ఎంపీపీ కొండ్రు మంజుభార్గవి చేతుల మీదుగా మండల కేంద్రంలోని 22 చెరువులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎంపీపీ కొండ్రు మంజు భార్గవి మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం



అందిస్తున్న ఉచిత చేప పిల్లలను ఆయకట్టు రైతులు సద్వినియోగం చేసుకోవలని అన్నారు. చెరువులో చేపలను వదిలిన తర్వాత చెరువులో నీరు వృధా పోకుండా చూసుకోవాలని , చేప పిల్లలు అలుగు ద్వారా తూము ద్వారా బయటికి వెళ్లకుండా వలలు కట్టి సరియైన జాగ్రత్తలు తీసుకోవాలని ఈ సందర్భంగా రైతులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రామారావు, ఎంపీవో శ్రీనివాసరావు, మర్కోడు సర్పంచ్ శంకర్ బాబు, నడిమిగూడెం సర్పంచ్ నరసింహారావు, కార్యదర్శులు ప్రవీణ్, సతీష్, రాజు, అన్వేష్, పాల్గొన్నారు

# దమ్ముంటే నా మీద పోటీ చేయ్

### నీకు నా ఓపెన్ ఛాలెంజ్..చూసుకుందాం

### నా ప్రజలని బిక్షగాళ్లు అంటావా..

### నోరు జాగ్రత్త..

### ఎమ్మెల్యే కందాళ వాల్- తుమ్మల వ్యాఖ్యలకు కౌంటర్

**ఖమ్మం, అక్టోబర్ 4(మనం బ్యూరో):** తుమ్మలా.. నీకు దమ్ముంటే నా మీద పోటీ చేయ్ .. నువ్వా..?నేనా..? చూసుకుందాం..? నీకు నిజం గా ధైర్యం ఉంటే, నీ నలభై ఏండ్ల రాజకీయ జీవితానికి విలువ ఉంటే ? రా. ఓపెన్ చాలెంజ్ చేస్తున్నా.. నీ అధిష్టానాన్ని అడుక్కొని రా.. పాలేరు లో నా మీద పోటీ చెయ్యి ? అంటూ పాలేరు ఎమ్మెల్యే కందాళ ఉపేందర్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. మాజీ మంత్రి తుమ్మలకు సవాల్ చేశారు. కూసుమంచి మండలంలోని మునిగేపల్లి, కేశ్వాపురం గ్రామంలో పర్యటించిన తుమ్మల నాగేశ్వరరావు పలు అసక్తికర వ్యాఖ్యలు చేయగా, వాటికి స్పందించిన పాలేరు ఎమ్మెల్యే కందాళ ఉపేందర్ రెడ్డి బుధవారం సాయంత్రం ఒక ప్రకటన విడుదల చేశారు. తుమ్మలకు ధైర్యముంటే నాపై పోటీ చేయాలని ఓపెన్ ఛాలెంజ్ చేశారు. ఇన్నిరోజులు, నన్ను ఎన్ని మాటలు అన్న మౌనం గా వున్నానని రెచ్చిపోతున్నావంటూ కందాళ అగ్రహం వ్యక్తం చేశారు. నువ్వు ఇంతే, నీ నోరు అంతే అని ప్రజలు ఇప్పటికే అనుకుంటున్నారు.. ఎవరినైనా అంటే ఊరుకుందును. కానీ నా ప్రజలని బిక్షగాళ్లు అంటావా.. నోరు జాగ్రత్త.. ఆపద లో వున్న వాళ్ళకి సాయం చేస్తే .. దాన్ని బిక్షం అంటావా.. ?? ఖబర్దార్ అంటూ హెచ్చరించారు. అవసరం లో వున్న వాళ్ళకి తోడువుంటే .. వాళ్ళని బిక్షగాళ్లు అనడానికి సిగ్గు అనిపించడం లేదా..? అంటూ దుయ్యబట్టారు. నీకు నా ఓపెన్ ఛాలెంజ్ .. దమ్ముంటే.. నా మీద పోటీ చెయ్యి ? .. అప్పుడు చూద్దాం, ఎవరు బిక్షగాల్లో.. ఎవరు చైతన్యవంతులో ?? అని సవాల్ చేశారు.



# ఉస్మానియా యూనివర్సిటీ నుండి అసిస్టెంట్ ప్రొఫెసర్ వీరన్నకు డాక్టరేట్



**భద్రాచలం, అక్టోబర్ 4 (మనం న్యూస్ ):** భద్రాచలం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అసిస్టెంట్ ప్రొఫెసర్ గా పనిచేస్తున్న ధర్మసోతు వీరన్న ఉస్మానియా విశ్వవిద్యాలయం నుంచి డాక్టరేట్ పొందారని కళాశాల ప్రధానా చార్యులు డి. భద్రయ్య తెలిపారు. ఉస్మానియా విశ్వవిద్యాలయం నుంచి రసాయన శాస్త్ర విభాగంలో నోవెల్ సబ్ స్టిట్యూటెడ్ ట్రైయోజోల్ హెటెరోసైక్లిక్ సమ్మేళనాల యొక్క సింథసిస్ , క్యారెక్టరైజేషన్ మరియు యాంటీ-కాన్సర్, యాంటీ- మైక్రోబయోయల్ యాక్టివిటీస్ మరియు మాలిక్యులర్ డాకింగ్ స్టడీస్ యొక్క పరిశోధన అనే అంశంపై ప్రొఫెసర్ జే.రాంచందర్ పర్యవేక్షణలో సిద్ధాంత గ్రంథానికి గాను డి.వీరన్న డాక్టరేట్ పొందారు. అంతర్జాతీయ జర్నల్ లో తన రెండుపరిశోధన వ్యాసాలు ప్రచురించటం జరిగినది. తన విద్యాభ్యాసమును గ్రామీణ ప్రాంతమైన గాజుల గట్టు గ్రామంలో ప్రాథమిక పాఠశాల నందు ఏడవ తరగతి వరకు పూర్తిచేసి అనంతరం మండల కేంద్రమైన గూడూరు నందు పదవ తరగతి వరకు చదివినారు.హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీలో తన పోస్ట్ గ్రాడ్యుయేషన్ 2009వ సంవత్సరంలో పూర్తి చేసినారు. 2011లో ఏపీపీఎస్సీ నిర్వహించిన డిగ్రీ లెక్చరర్ ఉద్యోగంలో రాష్ట్రస్థాయిలో నాలుగో ర్యాంకు సాధించి ఎస్.ఆర్.బీ.జి.ఎన్.ఆర్, ఖమ్మం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో తొలిత చేరారు. 2018 సంవత్సరంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల భద్రాచలం వచ్చారు. డాక్టరేట్ పొందిన సందర్భంగా కళాశాల అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది, కళాశాల సి.పి.డి.సి మెంబర్స్ విద్యార్థులు వీరన్న ని అభినందించి, సన్మానించారు.

# ప్రజల్ని బిచ్చగాళ్లను చేయలేను:తుమ్మల

### మండిపడ్డ మాజీ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు



**ఖమ్మం, అక్టోబర్ 4(మనం న్యూస్) :** దాన ధర్మాలతో ప్రజలను బిచ్చగాళ్ల లాగా నేను చూడలేను, ప్రజలే పదిమందికి దానం చేసే పరిస్థితికి తేవాలనేదే నాలక్ష్యమని మాజీ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు స్పష్టం చేశారు. కూసుమంచి మండలంలోని మునిగేపల్లి గ్రామంలో ప్రచార కార్యక్రమాన్ని తుమ్మల ప్రారంభించారు. ఎక్కడో బార్ షాపుల దగ్గర, కాంట్రాక్టర్లను పీడించే సంస్కృతి నాది కాదని అన్నారు. ఎప్పుడు ఎవరు చస్తారా అని చూసే రకాన్ని నేను కాదని ఆరోపించారు. ఎన్టీఆర్ మంత్రివర్గంలో చిన్నవయస్సులోనే మంత్రిగా పనిచేసే అవకాశం వచ్చిందని, అప్పటి నుంచి మొన్నటి వరకు కూడా ప్రజల శ్రేయస్సు కోరకే పనిచేశానని, ఏనాడు కూడా నా వ్యక్తిగత స్వార్థం కోసం పనిచేయలేదని అన్నారు. ప్రజల సమస్యలను గుర్తించి, ప్రజలు అడగకుండానే ఆ పనులను పూర్తి చేసే వారే నిజమైన నాయకుడవుతారని అన్నారు. అక్కడిక్కడ వసూళ్లు చేసి పైసలిస్తూ బిచ్చగాళ్లను చేయలేనని, ప్రజలను మెప్పించి మెప్పు పొందాలనే, అభివృద్ధి పనులను పూర్తి చేసి ప్రజల సంతోషాన్ని చూస్తానని అన్నారు. నా లక్ష్యం, నా ఆశయం ఒక్కటేనని, గోదావరి జలాలను పాలేరు కు తీసుకరావడం, గోదావరి నీళ్లతో మీ అందరి కాళ్లు కడగటమే నా లక్ష్యమన్నారు. గోదావరి నీళ్లు వచ్చే వరకు నేను రాజకీయాల్లో ఉంటానని అన్నారు. ప్రజలు వాళ్ళ కాళ్ళ మీద వాళ్ళు నిలబడేలా ఎడగాలనేది నా కోరిక అని అన్నారు. పార్టీలోకి వచ్చిన తరువాత అందరూ మనవాళ్లే అనుకుని పార్టీని అధికారంలోకి తీసుకురావడానికి కృషి చేస్తానని అన్నారు. కొందరు అధికారాన్ని వాళ్ళ స్వార్థం కోసం, అధికార యంత్రాంగాన్నీ వాడుకొంటున్నారని, అటువంటి వారికి తిలోదకాలు ఇచ్చేటందుకి ప్రజలు సిద్ధంగా ఉన్నారని అన్నారు. అహంకారం తో చేసే పనులకు కాంగ్రెస్ పార్టీ అడ్డుకట్ట వేస్తుందన్నారు. ఐదు సంవత్సరాలు పదవిలో ఉండి ప్రజలను పీడించుకు తిన్నారని ఆరోపించారు. కార్యకర్తల కు కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని తెల్చి చెప్పారు. . పదవులు ఎవ్వరికీ శాశ్వతం కాదన్నారు. పదవులలో ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తే మనకు పుట్టగతులు ఉండవనే విషయాన్ని గుర్తుంచుకోవాలని సూచించారు. తెలంగాణ ప్రాంతం ఎవడి జాగీరు కాదన్నారు. నా రాజకీయ జీవితం మొత్తం జిల్లా అభివృద్ధికి అంకితమిచ్చాను. ప్రజల కళ్ళలో ఆనందం కోసమే నేను పని చేస్తానని హామినిచ్చారు. ఈ జిల్లా నే కాదు రాష్ట్ర వ్యాప్తంగా నా శక్తీ మేరకు పని చేస్తానని, కచ్చితంగా కాంగ్రెస్ అభ్యర్థుల గెలుపు కోసం పనిచేస్తానని హామినిచ్చారు.